సాక్షి 24|7

అనంతపురం

బుధవారం
30-8-2017

శింగనమల చెరువులో వినాయక నిమజ్జనం



శోభాయమానం



జనసంద్రంగా మారిన
సప్తగిరి సర్కిల్



యువతి నిమజ్జనోత్సాహం

అనంత మది పులకించింది. అడుగడుగునా భక్తి పారవశ్యం పరవళ్లు తొక్కింది. ఐదు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న ఆది దేవుడి శోభా యాత్ర కనుల పండువగా సాగింది. దారి పొడవునా బారులు తీరిన భక్తజనం.. ఆకట్టుకునే వేషధారణలు.. రంగులు పులిమిన మగువల మోములు.. తన్మయత్వంతో కదిలిన పాదాలు.. మంగళవారం పార్వతీ తనయుని నిమజ్జనోత్సవం వైభవోపేతంగా ముగిసింది.

8,9లో

గిడుగు సేవలు చిరస్మరణీయం

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివని జాయింట్ కలెక్టర్ రమామణి అన్నారు. 6లో



గిడుగు రామ్మూర్తికి జేసీ రమామణి నివాళి



నేడు టీబీ డ్యాం
నీటి విడుదల

2లో

వేరుశనగ 60%

లక్షల హెక్టార్లలో..

8.01	సాధారణ సాగు
6.04	వేరుశనగ సాధారణ సాగు
3.80	సాగయిన పంట
4.55	ప్రస్తుత ఖరీఫ్ సాగు



ప్రస్తుత ఖరీఫ్‌లో పంటల సాగు

పంట	సాధారణ సాగు (హెక్టార్లలో)	సాగులోని విస్తీర్ణం (హెక్టార్లలో)
వేరుశనగ	6,04,100	3,60,120
కంది	50,570	43,259
పత్తి	46,161	24,840
ఆముదం	13,292	6,029
మొక్కజొన్న	18,768	8,388
జొన్న	12,560	1,220
వరి	22,169	2,267
సజ్జ	2,191	2,441
రాగి	1,420	842
కొర్ర	3,217	1,224
ఉలవ	6,335	818
పెసర	6,357	729
అలసంద	1,320	249

అనంతపురం అగ్రికల్చర్:

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఖరీఫ్ అతి కష్టం మీద సాగుతోంది. వర్షాలు అదును దాటి కురుస్తుండటంతో పంటల సాగు విషయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా ఒక అంచనాకు రాలేని పరిస్థితి నెలకొంది. ప్రధాన పంట వేరుశనగ 6.04 లక్షల హెక్టార్లకుగాను ఎట్టకేలకు 3.60 లక్షల హెక్టార్లలో సాగయింది. అంటే 60 శాతం విస్తీర్ణంలో పంటలు సాగు చేయడంతో.. ఒకవేళ దెబ్బతిన్నా పెట్టుబడి రాయితీ(ఇన్‌పుట్ సబ్సిడీ) మంజూరుకు మార్గం సుగమమైంది. గత జూన్‌లో 63.9 మిల్లీమీటర్లకు గాను 59.2 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో వేరుశనగ సాగుకు రైతులు సిద్ధమయ్యారు. అయితే కీలకమైన జూలై నెలలో వరుణుడు ముఖం చాటేయడంతో సాగు పడకేసింది. జూలైలో 67.4 మిల్లీమీటర్లకు గాను 55 శాతంతక్కువగా 31.4 మిల్లీమీటర్లకే పరిమితమైంది. నైరుతి రుతు పవనాలు, అల్ప పీడనాలు ఏమాత్రం ప్రభావం చూపకపోవడంతో ఆగస్టు 5వ తేదీ వరకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కారణంగా వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, మొక్కజొన్న తదితర అన్ని పంటలు ఎండుముఖం పట్టాయి. ఇక ఈ ఏడాది మొదట్లోనే కరువు రక్కసి అనంత రైతులను ఉక్కిరిబిక్కిరి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం రెయిన్‌గన్ల పేరిట కొద్ది రోజులు హడావుడి చేసినా ఒక్క ఎకరా వేరుశనగ పంటను కూడా కాపాడలేకపోయారు. ఆగస్టు 5 తర్వాత వాతావరణంలో కాస్త మార్పు వచ్చింది. అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఐదారు మండలాల్లో భారీ వర్షపాతం నమోదయింది. ఆగస్టులో 88.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం కాగా 96.3 మిల్లీమీటర్లు నమోదయింది. ఇదంతా 15 రోజుల్లో కురిసిన వర్షమే కావడం విశేషం. ఈ నేపథ్యంలో ఎండుతున్న పంటలకు జీవం వస్తోంది. అయితే వేరుశనగలో శనగపచ్చ పురుగు, పత్తిలో ప్రమాదకరమైన గులాబిరంగు పురుగు, ఆముదంలో నామాల పురుగు, మొక్కజొన్నలో తామర పురుగు బెడద కారణంగా రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రత్యామ్నాయం అంతంతే..

ఆరు లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు వేయించాలని వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించినా అందులో సగం విస్తీర్ణంలో కూడా పంటలు వేసే పరిస్థితి కనిపించడం లేదు. అయితే వేరుశనగ 3.60 లక్షల హెక్టార్లు, కంది 43వేల హెక్టార్లు, పత్తి 24 వేల హెక్టార్లు, ఆముదం 6వేల హెక్టార్లు, మొక్కజొన్న 8,400 హెక్టార్లలో వేయడంతో ఖరీఫ్ విస్తీర్ణం 57 శాతం పూర్తయింది. ఇక ప్రత్యామ్నాయం 20 శాతం విస్తీర్ణంలో సాగులోకి వచ్చే అవకాశం ఉండగా.. మొత్తం మీద 20 శాతం విస్తీర్ణం ఈ సారి బీడు భూములుగా మిగిలిపోవచ్చని అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం జొన్న, పెసలు, అలసంద, ఉలవ తదితర పంటలు వేస్తున్నారు. సెప్టెంబర్‌లో కూడా ఈ పంటలు వేసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

30 మండలాల్లో తగ్గిన వేరుశనగ

వేరుశనగ పంట 60 శాతం విస్తీర్ణంలో సాగులోకి వచ్చినా 30 మండలాల్లో 50 శాతం లోపు విస్తీర్ణంలో వేశారు. ఆత్మకూరు, బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం, అమరాపురం, అగళి, గుడిబండ, బుక్కపట్టణం, కదిరి, నల్లమాడ, గాండ్లపెంట తదితర మండలాల్లో విస్తీర్ణం బాగా పెరిగింది. శింగనమల, గుత్తి, రామగిరి, ఉరవకొండ, వజ్రకరూరు, రొళ్ల, మడకశిర, డి.హిరేహాల్, కనేకల్లు, రాయదుర్గం, బొమ్మనహాల్, కుందుర్పి, కంబదూరు, రాప్తాడు, రొద్దం, పెనుకొండ, తాడిపత్రి, నార్పల, ఎన్పీ కుంట, తలుపుల తదితర మండలాల్లో వేరుశనగ విస్తీర్ణం తక్కువగా ఉంది.

ప్రశాంతంగా నిమజ్జనం

- ఊపిరి పీల్చుకున్న పోలీసు అధికారులు
- అర్ధరాత్రి వరకూ కొనసాగిన వేడుకలు

నిమజ్జనానికి శింగనమల చెరువుకు తరలుతున్న గణపయ్యలు



అనంతపురం సెంట్రల్: వినాయక నిమజ్జన వేడుకలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంతో పాటు ప్రధానంగా కదిరి, తాడిపత్రి డివిజన్ ప్రాంతాల్లో వినాయక నిమజ్జన వేడుకలు కోలాహలంగా సాగాయి. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఎస్పీ అశోక్‌కుమార్ ముందస్తు చర్యలు తీసుకున్నారు. కదిరిలో స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగి శాంతిభద్రతలు పర్యవేక్షించారు. అనంతపురంలో అడిషనల్ ఎస్పీ మాల్యాద్రి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీసులు మద్యం దుకాణాలను మూయించారు. వీరితో పాటు అనంతపురం, తాడిపత్రి, కదిరిలో కలిసి 13 మంది డీఎస్పీలు బందోబస్తులో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం నుంచే ట్రాఫిక్ డైవర్షన్ చేశారు. తాడిపత్రి నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలు సెంట్రల్ జైలు వద్ద మళ్లించి భద్రంపల్లి మీదుగా తడకలేరుకు చేరుకుని, గుత్తి రోడ్డు గుండా బస్టాండ్‌లోకి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కళ్యాణదుర్గం, బళ్లారి రహదారుల నుంచి వచ్చే వాహనాలు మొదటి, రెండవ రోడ్డుల గుండా బస్టాండ్‌లకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. తాడిపత్రి రహదారి నాలుగు వరుసలు కావడంతో ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు కలగలేదు. దీంతో శోభాయాత్ర సాఫీగా సాగింది. అర్ధరాత్రి ఒకటి వరకు నగరంలో ఊరేగింపులు సాగాయి. తాడిపత్రిలో రాత్రి 7 గంటలకు, కదిరిలో 12 గంటలకు నిమజ్జనం పూర్తయింది.

నేడు టీబీ డ్యాం నీటి విడుదల

- తాగునీటి అవసరాల కోసమే..

సాక్షిప్రతినిధి, అనంతపురం: జిల్లా తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర డ్యాం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వీరపాండియన్ తెలిపారు. మంగళవారం రెవెన్యూ భవన్‌లో జిల్లా సమీక్ష సమావేశంలో ఉండగా ఈ మేరకు కలెక్టర్‌కు సమాచారం అందింది. వెంటనే విషయాన్ని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రోజూ 1200 క్యూసెక్కుల చొప్పున జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తారని, ఇందులో 500 క్యూసెక్కుల నీరు జిల్లాకు వస్తాయని వివరించారు. తాగునీటి అవసరాలను తీర్చడానికి సీఆర్ఎఫ్ నిధుల నుంచి కాకుండా నాన్ సీఆర్ఎఫ్ ద్వారా నిధులు అందిస్తే బోర్లు వేసి నీరందించేందుకు వీలవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేయించాలని కలెక్టర్ ఆయనను కోరారు.

ప్రియుడే యముడు

- పద్ధతి మార్చుకోలేదని హత్య
- మృతదేహంతో పోలీస్‌స్టేషన్‌లో లొంగుబాటు




కారులోనే మృతి చెందిన మల్లీశ్వరి, లొంగిపోయిన నిందుతుడు అశోక్

తనకల్లు: తనతో కాకుండా మరికొంత మందితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం సహించలేకపోయిన ప్రియుడు విచక్షణారహితంగా ప్రియురాలిని కడతేర్చాడు. శవాన్ని నేరుగా కారులో పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. తనకల్లు మండలంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. కదిరి పట్టణానికి చెందిన అశోక్‌కు భార్య సుభాషిణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అశోక్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అదే పట్టణంలోని ఎన్జీఓ కాలనీలో నివాసముంటున్న కుమార్ బ్రిక్స్, టైల్స్ వర్క్ చేసేవాడు. కుమార్ అప్పుడప్పుడు సిమెంట్ ఇటుకలు, టైల్స్‌ని అశోక్‌కు చెందిన టాటా ఏస్ వాహనంలో తరలించేవాడు. దీంతో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. కుమార్ ఇంట్లో లేని సమయంలో అశోక్ వచ్చి వెళ్లేవాడు. ఆ క్రమంలోనే కుమార్ భార్య మల్లీశ్వరి(40)తో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న కుమార్.. అశోక్‌తో గొడవపడ్డాడు. కొద్దిరోజుల తర్వాత అశోక్ తిరుపతికి మకాం మార్చాడు. అక్కడే కారు పెట్టుకొని బాడుగలకు తిప్పేవాడు. దూరంగా వెళ్లినా మల్లీశ్వరితో వివాహేతర సంబంధాన్ని వదులుకోలేదు. మంగళవారం తనకల్లు మండలం కొక్కంటి క్రాస్‌కు మల్లీశ్వరిని రప్పించుకున్నాడు. అక్కడి నుంచి తన కారు(ఏపీ 03 టీవీ 5788)లో ఆమెను కూర్చోబెట్టుకొని పెట్రోల్ బంకు ఎదురుగా రోడ్డు పక్కన ఆపాడు. కారులోనే గొడవకు దిగాడు. 'నువ్వు నాతోనే కాదు.. ఇంకా ఆరుగురితో వివాహేతర సంబంధం పెట్టుకున్నావు. వెంటనే వాటన్నింటినీ వదులుకో' అని అశోక్ హుకుం జారీ చేయడంతో ఆమె ఒప్పుకోలేదు. ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తుడైన అశోక్ కొడవలితో మల్లీశ్వరి మెడపై ఐదుసార్లు నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం మృతదేహంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి లొంగిపోయాడు. తానే ఆమెని హత మార్చినట్లు ఒప్పుకున్నాడు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ తెలిపారు.

కంప్యూటర్ ఆపరేటర్‌కు గాయాలు

గార్లదిన్నె: కల్లూరులో 44వ నంబరు జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కంప్యూటర్ ఆపరేటర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు... ధర్మవరం తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే విజయ్‌కుమార్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో గుత్తికి వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా గార్లదిన్నె మండలం కల్లూరు వద్ద అంబేడ్కర్ సర్కిల్ వద్దకు రాగానే కొప్పలకొండకు చెందిన ట్రాక్టర్ ఢీకొంది. గాయపడిన విజయకుమార్‌ను పోలీసులు హైవే అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతిచెందిన సుబ్బరాయుడు

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఏఎస్ఐ బాషా తెలిపిన మేరకు.. ఛాయాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు (45)గుంతకల్లు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తున్నాడు. కొనకొండ్లలోని ఐటీఐ కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదంలో సుబ్బరాయుడు అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఉరవకొండ సీఐ చిన్నగౌస్ పరిశీలి ంచారు. వజ్రకరూరు ఏఎస్ఐ బాషా, పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడికి భార్యతోపాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

ఖాకీల అత్యుత్సాహం

- కొళాయి ఏర్పాటు విషయంలో గొడవ..
- 18న కోర్టుకు హాజరైన నిందితులు.. రిమాండ్‌కు ఆదేశం
- విచారణ పేరుతో రెండురోజుల కస్టడీకి తీసుకున్న పోలీసులు
- మంత్రి మెప్పు కోసమే కస్టడీకి అంటున్న నిందితుల బంధువులు



నిందితులను స్టేషన్‌కు తీసుకొస్తున్న పోలీసులు

రాయదుర్గం: కణేకల్లు మండలంలో పట్టపగలే సర్పంచ్ హత్య జరిగినా, రాయదుర్గం పట్టణంలో చోరీలు పెరుగుతున్నా, లారీలకు లారీలు ఇసుక తరలిపోతున్నా పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదు. చిన్నపాటి గొడవలకు పాల్పడి రిమాండ్‌లో ఉన్న వారిపై మాత్రం విచారణ పేరుతో పోలీస్ కస్టడీకి తీసుకోవడం చర్చనీయాంశమైంది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను వేధించి, భయాందోళనకు గురిచేస్తూ వివాదాస్పదమవుతున్నారు. వివరాల్లోకెళితే.. కణేకల్లు మండలం యర్రగుంట గ్రామంలో జూలై 7న తాగునీటి కుళాయి ఏర్పాటు విషయంలో ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. ఇందులో ఒక వర్గానికి చెందిన వ్యక్తికి కాలు విరిగిపోగా, మరో వర్గానికి చెందిన వ్యక్తికి తలకు గాయమై ఆరు కుట్లు పడ్డాయి. ఇంటివద్దకు వచ్చి గొడవకు దిగారని ఈ దాడిలో తమ తండ్రి చంద్రమౌళిరెడ్డి కాలువిరిగిపోయిందని వైఎస్సార్ సీపీకి చెందిన శ్రీనివాసరెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డిలు కణేకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇందుకు కౌంటర్‌గా.. హత్యాయత్నం చేశారని వన్నారెడ్డి తదితరులు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో భయపడిపోయిన శ్రీనివాసరెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డిలు పరారయ్యారు. ఆ సమయంలో నియోజకవర్గంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బాధితుల బంధువులను విచారణ పేరుతో పట్టుకువచ్చి స్టేషన్లు మార్చిమార్చి వేధించారు. చివరకు ఆగస్టు 18న నిందితులు కళ్యాణదుర్గం కోర్టుకు హాజరు కాగా.. వీరికి జడ్జి రిమాండ్ విధించారు. గతంలో ఎన్నడూలేని విధంగా రాయదుర్గం జడ్జికి అప్పీలు చేసి విచారణ పేరుతో ఆ ఇద్దరు యువకుల(శ్రీనివాసరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి)ను రెండురోజుల పాటు పోలీసులు కస్టడీకి తీసుకోవడంపై బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జడ్జి రిమాండ్‌కు ఆదేశించిన తరువాత కూడా విచారణ అంటూ పోలీసులు తీసుకురావడం చిత్రహింసలకు గురిచేయడానికే అంటూ వాపోతున్నారు. మంత్రి వద్ద మెప్పు పొందడం కోసమే తమను భయభ్రాంతులకు గురిచేయడానికి పోలీసులు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కణేకల్లు ఎస్ఐ యువరాజును వివరణ కోరగా రాయదుర్గం జడ్జికి అప్పీలు చేసి విచారణ నిమిత్తం రెండురోజులు కస్టడీకి తీసుకున్నది వాస్తవమేనన్నారు. న్యాయవాది సమక్షంలోనే విచారణ చేయాలని జడ్జి ఆదేశించారన్నారు. విచారణకు ముందు కణేకల్లు ప్రభుత్వాస్పత్రిలో పరీక్షలు చేయించి స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు వివరించారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

రాయదుర్గం: వినాయక నిమజ్జనంలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణంలోని 9 మద్యం షాపులను ఎక్సైజ్ అధికారులు సోమవారం రాత్రి సీజ్ చేశారు. అయితే అవేమీ పట్టనట్లు కొంతమంది లైసెన్స్‌దారులు తమ వ్యక్తులతో పాత బస్టాండు, కేబీ ప్యాలేస్ రోడ్డు, బళ్లారి రోడ్డులో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపట్టారు. ప్రజలే ఫోన్ల ద్వారా ఫిర్యాదు చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎక్సైజ్ అధికారులు అక్కడికి చేరుకునేలోగా అమ్మే వ్యక్తులు బాటిళ్లు వదిలి పరారయ్యారు. ఎక్సైజ్ సీఐ సోమశేఖర్‌ను వివరణ కోరగా పాతబస్టాండు వద్ద 20 హెచ్‌డీ క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. బాటిళ్లపై ఉన్న బ్యాచ్ నంబర్ ఆధారంగా ఏ షాపు వారిదో గుర్తించి, చర్యలు తీసుకుంటామన్నారు.

అయ్యో పాపం

- ఆటో కింద పడి చిన్నారి దుర్మరణం



మృతి చెందిన కార్తీక

కదిరి అర్బన్: అభం శుభం తెలియని చిన్నారి ఆటో చక్రాల కిందపడి ప్రాణం కోల్పోయింది. పట్నం గ్రామంలో రాధిక, ఆంజనేయులు దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. మంగళవారం ఉదయం తాగునీరు పట్టుకునేందుకు రాధిక ఆటో ట్యాంకర్ వద్ద కెళ్లింది. ఆమె వెనకాలే కార్తీక (3) వెళ్లింది. బిందెలో నీరు పట్టుకుని తల్లి అక్కడి నుంచి వెళ్లిపోయింది. చిన్నారి వెనకాలే నిల్చుని ఉండిపోయింది. ఇంతలో ఎదురుగా వస్తున్న వాహనానికి దారివ్వడం కోసం డ్రైవర్ ఆటో ట్యాంకర్‌ను వెనక్కు తోలాడు. వెనుకచక్రాల కిందపడిన కార్తీక తీవ్రంగా గాయపడింది. ఆస్పత్రికి తరలించేలోపు మృతి చెందింది. కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఆస్పత్రికి తరలించారు. పట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

12 మందికి పిచ్చికుక్క కాటు

ధర్మవరం అర్బన్: మల్కాపురం గ్రామానికి చెందిన 12 మందిని మంగళవారం పిచ్చికుక్క కరిచింది. తెల్లవారుజామున ఇళ్ల వద్ద నిద్రిస్తున్న వారిపై ఒక్కసారిగా దాడి చేసింది. కుక్కకాటుకు గురైన వారిని ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. పిచ్చికుక్కను గ్రామం నుంచి తరిమేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాము కాటుతో రైతు మృతి



మృతుడు తిప్పారెడ్డి (ఫైల్)

రొద్దం: గౌరాజుపల్లికి చెందిన రైతు తిప్పారెడ్డి (45) పాముకాటుతో మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. సోమవారం అర్ధరాత్రి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో తిప్పారెడ్డి పాము కాటుకు గురయ్యాడు. మంగళవారం ఉదయం అపస్మారకస్థితిలో ఉన్న ఆయన్ని కుటుంబ సభ్యులు పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుంచి అనంతపురం తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆయన మృతి చెందినట్లు వివరించారు. మృతుడు తిప్పారెడ్డికి భార్య శకుంతలమ్మ, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మోటార్ సైకిల్‌కు నిప్పు



రాయదుర్గం అర్బన్: పట్టణంలోని దాసప్పరోడ్డు పక్కన శ్రీసరస్వతి శిశుమందిరానికి వెళ్లే దారిలో నివాసం ఉంటున్న ఎన్ రామకృష్ణకు చెందిన మోటార్ సైకిల్‌కు దుండగులు మంగళవారం తెల్లవారుజామున నిప్పంటించారు. ఇంటి ముందు మంటలు ఎగిసిపడుతుండటంతో బాదితుడు బయటకు వచ్చి చశాడు. వెంటనే ఫైరింజన్ సిబ్బందికి సమాచారం అందించాడు. ఫైరింజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. దాదాపు రూ.50వేల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితుడు చెప్పాడు. రెండేళ్ల కిందట కూడా తన మామ కిష్టప్ప మోటార్ సైకిల్‌కు కూడా ఇదే విధంగా నిప్పంటించారని వాపోయాడు. ఎస్ఐ మహానంది సిబ్బందితో పాటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయ ప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సెక్షన్ 51 విచారణ చట్ట విరుద్ధం

- 115 డీ సెక్షన్‌ను కాలరాస్తున్న సహకార శాఖ
- డీసీసీబీపై సర్వహక్కులు ఆర్‌బీఐ, నాబార్డుకే
- విచారణను నిలిపేయాలని బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతల డిమాండ్



మాట్లాడుతున్న బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రుష్యేంద్రబాబు, ఇతర నాయకులు

అనంతపురం అగ్రికల్చర్:

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) హక్కులను కాలరాస్తూ సహకార శాఖ అధికారులు సెక్షన్ 51 ప్రకారం విచారణకు ఆదేశించడం చట్ట విరుద్ధమని బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు తప్పుపట్టారు. మంగళవారం నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రుష్యేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి మున్వర్‌బాషా, సహకార బ్యాంకు ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానకీ రామ్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు సుఖదేవబాబు, నాయకులు మల్లికార్జునుడు, అనంత పద్మనాభం, ఎస్.రమేష్, రామచంద్రా రెడ్డి తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆకాశరామన్న ఉత్తర్వులు, అనామక వ్యక్తుల ఫిర్యాదును ఆసరా చేసుకుని డీసీసీబీ వ్యవహారాలపై సహకార శాఖ రిజిస్ట్రార్ సెక్షన్ 51 విచారణకు ఆదేశించడం చట్టవ్యతిరేకమని తెలిపారు. క్రిమినల్ కేసులంటూ, ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ విచారణ పేరుతో విచారణాధికారి నారాయణస్వామి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తుండం మరీ దారుణమని విమర్శించారు. సహకార చట్టంలో చేసిన సవరణ వల్ల 115–డీ సెక్షన్ ద్వారా సహకార బ్యాంకులు, సంఘాలు స్వయం ప్రతిపత్తిని సాధించుకున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సహకారశాఖకు చాలా వరకు హక్కులు తగ్గిపోయాయన్నారు. 115 డీ సెక్షన్ ద్వారా డిపాజిట్ల సేకరణ, రుణ వితరణ అంశాలు, పరవేక్షణ, ఉద్యోగుల పదోన్నతులు, సర్వీసు అంశాలు, వారి బాగోగులు, అంతర్గత నియంత్రణ, అడిట్ లాంటి హక్కులు సహకార బ్యాంకులు, సంఘాలకు సంక్రమించాయన్నారు. డీసీసీబీలు, సొసైటీలపై సర్వహక్కులు కేవలం రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), జాతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు)కు మాత్రమే ఉంటాయని వివరించారు. ఈ నేపథ్యంలో సహకారశాఖ, రిజిస్ట్రార్‌కు బ్యాంకు ఉద్యోగులతో ఎలాంటి సంబంధాలూ ఉండవని తెలిపారు. వాస్తవాలు తెలుసుకుని విచారణను తక్షణం నిలిపేయాలని డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధంగా సాగుతున్న సెక్షన్ 51 విచారణ ఆపేయాలని, విచారణాధికారి వ్యవహారశైలికి వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిస్తామని నేతలు స్పష్టం చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీ జిల్లా వ్యాప్తంగా ఉన్న 28 సహకార బ్యాంకు కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు ఉంటాయని, 4వ తేదీ నుంచి డీసీసీబీ ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవిందు డిమాండ్



ధర్నాలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జి.గోవిందు

అనంతపురం అర్బన్: ఉద్యోగులకు తీవ్ర నష్టదాయకంగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జి.గోవిందు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఎస్టీయూ జిల్లా కార్యదర్శి జె.రామన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక జీవన భద్రతగా ఉన్న పింఛను విధానాన్ని రద్దు చేసి 2004 జనవరి ఒకటి నుంచి కేంద్ర సర్వీసులు, అదే ఏడాది సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి ప్రభుత్వ నియామకాలు పొందిన వారికి నూతన పింఛను విధానం వర్తింపచేశారన్నారు. వేతన, కరువు భత్యం నుంచి ప్రతి నెలా 10 శాతం మినహాయించి అంతే మొత్తం ప్రభుత్వం జతచేసి షేర్‌మార్కెట్‌లో మదుపు చేస్తోందన్నారు. ఆపత్కాలంలో ఆ నిధి నుంచి అడ్వాన్సుగా కానీ, భాగపూర్వక చెల్లింపు పొందే అవకాశం కానీ లేదన్నారు. ఉద్యోగ విరమణ రోజున 60 శాతం నగదుగా చెల్లించి 40 శాతం షేర్‌మార్కెట్‌లో మదుపు పెట్టి దానిపై వచ్చే ప్రతిఫలాన్ని పింఛనుగా చెల్లిస్తుందన్నారు. అంటే ఉద్యోగ విరమణ తరువాత సామాజిక, ఆర్థిక, జీవన భద్రతను షేర్‌మార్కెట్ ఉత్థాన పతనాలకు వదిలేయడమే అన్నారు. పింఛనుపై కరువుభత్యం లేదన్నారు. 1980 పింఛను నిబంధనల ప్రకారం ఉద్యోగ విరమణానంతరం గ్రాట్యుటీ పింఛను, కమ్యుటేషన్ చివరి నెల మూల వేతనంతో సగం పింఛను దానిపై డీఏ పొందడం, పింఛనుదారు మరణిస్తే భార్య లేక భర్తకు ఫ్యామిలీ పింఛను సౌకర్యం ఉన్న పాత పింఛను విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణిని నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏఎస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు జి.సూర్యుడు, ఎన్.రమణారెడ్డి, నాయకులు నాగభూషణ, రామాంజినేయులు, డేనియల్, సంతోశ్‌కుమార్, ప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:


ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ: సహస్రకలశాభిషేకం

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: :కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి బుధవారంల నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటలనుండి యదావిధిగా పూజల కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

33.6°/24.7°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పీసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



అధికార దుర్వినియోగంతో గెలుపు

- నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై ప్రకాష్‌రెడ్డి
- 2న నవరత్నాల సభను జయప్రదం చేయాలని పిలుపు



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: టీడీపీ ప్రజాప్రతినిధుల అధికార దుర్వినియోగానికి పాల్పడడం వల్లనే నంద్యాల ఉప ఎన్నికలలో ఆ పార్టీ గెలుపు సాధ్యమైందని వైఎస్సార్ సీపీ రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. అనంతపురంలోని తన స్వగృహంలో మంగళవారం ఆయన నియోజకవర్గ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఫలితాలపై చింతించాల్సిన అవసరం లేదన్నారు. ఏ ఉప ఎన్నికల్లోనైనా అధికారంలో ఉన్న పార్టీల అభ్యర్థులే గెలుపొందుతుంటారని విశ్లేషించారు. అయితే ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు టీడీపీ సర్వశక్తులు ధారపోసిందని అన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరూ అక్కడే తిష్టవేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. సాధారణ ఎన్నికలలో ఇలాంటి అరాచకాలకు తావుండదని అన్నారు. 2019 ఎన్నికలలో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమంటూ కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఇందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల హామీలపై విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. దీనిపై అవగాహన కల్పించేందుకు అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఎంఐఆర్ ఫంక్షన్ హాల్‌లో సెప్టెంబర్ 2న తలపెట్టిన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాప్తాడు, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల కన్వీనర్లు రామాంజినేయులు, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, నాగముని, నాగరాజు, సీనియర్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఆదాయ సమాచారం సేకరణ



టౌన్ ప్లానింగ్ సిబ్బందితో డేటాను తీసుకుంటున్న అమృత్ బృందం సభ్యులు

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థలో వివిధ విభాగాల నుంచి వచ్చే ఆదాయ సమాచారాన్ని, మౌలిక సదుపాయాల వివరాలను అమృత్ బృందం సభ్యులు సుస్మిత, సంస్కృత, ఎడ్విన్ మంగళవారం సేకరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్యం విభాగంలో వస్తున్న ఆదాయానికి సంబంధించిన డేటాను సంబంధిత సిబ్బందితో తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్న ప్రాజెక్టులపై ఆరా తీశారు. అమృత్ అయాబ్ నగరంలో ఏపీఎండీపీ, అమృత్ స్కీం కింద మంజూరైన నిధుల వివరాలను బృందం సభ్యులకు తెలియజేశారు.

బాల్య వివాహాల నిరోధక చట్టంపై సదస్సు

అనంతపురం రూరల్: బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం ఉదయం 10 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మంగళవారం తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు.

యోగా, ధ్యానంతో ఏకాగ్రత సాధ్యం

జేఎన్‌టీయూ: యోగా, ధ్యాన సాధనతో ఏకాగ్రత సాధ్యమని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.కృష్ణయ్య అన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు ప్రముఖ యోగా గురువు రఘు గురూజీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సామాజిక సేవ చేయటం అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.ప్రహ్లాదరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ దుర్గాప్రసాద్, పీఆర్వో అంకారావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు హంద్రీ-నీవా నీరివ్వాలి

- మంత్రికి సీపీఐ జిల్లా కార్యదర్శి, నాయకుల వినతి



మంత్రి దేవినేనికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్: పామిడి పర్యటన సందర్భంగా ఈ ఏడాది ఏప్రిల్ 24న సీఎం చంద్రబాబు తన జన్మదిన కానుకగా ఇచ్చిన హామీ మేరకు గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని 20 చెరువులకు హంద్రీ-నీవా నీరివ్వాలని నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు సీపీఐ నాయకులు విన్నవించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీశ్, రైతు సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేసి పరిస్థితి వివరించారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, మందాలప్ప, జయన్న, సంజీవరెడ్డి, ఆదిశేషులు, కదిరప్ప, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

అనంతపురం న్యూసిటీ: ఐడియల్ యూత్ మూమెంట్(ఐవైఎం)లక్ష్మీనగర్‌లోని ప్రాథమిక ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులకు డీఈఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రలీల నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఐవైఎం పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐవైఎం నేతలు ఇస్హాక్, జిలాన్, ఉమర్, ఫరూక్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

అనంత ఎమ్మెల్యే, మేయర్‌పై చర్యలకు డిమాండ్

మంత్రి దేవినేనికి వినతిపత్రం సమర్పించిన టీడీపీ కార్పొరేటర్



పార్థసారథి నివాసం ఎదుట నిరీక్షిస్తున్న కార్పొరేటర్ ఉమామహేశ్వర్, ఇళ్లు కోల్పోయిన బాధితులు

అనంతపురం టౌన్: అనంతపురం ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, నగర మేయర్ స్వరూపపై చర్యలు తీసుకోవాలంటూ నగర 29వ డివిజన్ కార్పొరేటర్ (టీడీపీ) ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం రెవెన్యూ భవన్‌లో మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పార్థసారథి నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రిని కలిసేందుకు ఉమామహేశ్వరరావు ప్రయత్నించారు. ఆ సమయంలో ఆయన వెంట విజయనగర్ కాలనీ బాధితులు ఉన్నారు. ఇళ్లు కూల్చి వేయడంతో రోడ్డున పడ్డ వారి వెతలను మంత్రి దేవినేని దృష్టికి తీసుకెళ్లేందుకు కార్పొరేటర్ ప్రయత్నించడంతో కంగుతిన్న జిల్లా టీడీపీ నాయకులు అతని చర్యలను అడ్డుకున్నారు. కనీసం ఇంటి లోపలకు రానివ్వకుండా సెక్యూరిటీ గార్డులకు పురమాయించి నిలువరించారు. అనంతరం సాయంత్రం రెవెన్యూ భవన్‌కు వెళ్లి మంత్రి దేవినేని కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అక్రమాలను తాను ముందు నుంచి వ్యతిరేకిస్తున్నానని, దీని కారణంగానే తన డివిజన్‌కు పార్టీ ఇన్‌చార్జ్‌ను నియమించారని పేర్కొన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో రెండు సార్లు ఓడించినా మూడో సారి గెలుపొందానని, దీన్ని సహించలేక తన డివిజన్‌లో మేయర్ స్వరూప, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కుమ్మక్కై పారిశుద్ధ్య పనులు, రోడ్లు, నీటి వసరులు ప్రజలకు అందకుండా నిలిపివేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నో భూకబ్జాలు, అక్రమాలు చేశారని, ఇవన్నీ ఎమ్మెల్యే దగ్గర ఉన్న అనుచరులే తన వద్ద ప్రస్తావించినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

అనంతపురం | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

ప్రతి ఏటా.. ఇబ్బందే

- ఆరుతడి పంటల సాగుకూ కటకటే
- తీవ్రంగా నష్టపోతున్న అనంత ఆయకట్టు రైతులు
- అసలు విషయాన్ని గుర్తించడంలో ప్రజాప్రతినిధుల వైఫల్యం
- నేడు సాగునీటి సలహా మండలి సమావేశం



అనంతపురం సెంట్రల్:

తుంగభద్ర జలాశయానికి చేరుతున్న నీటిని కర్ణాటక ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపింది. దీని కోసం అనంత ఆయకట్టు రైతులు, ప్రజల ప్రయోజనాలను తొక్కి పెడుతోంది. న్యాయబద్ధంగా మనకు రావాల్సిన నీటిని రాబట్టుకోవడంలో జిల్లా ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. జలాశయంలో 60 టీఎంసీలకు పైగా నీరున్నా ఇంట వరకూ జిల్లాకు చుక్క నీరు విడుదల కాలేదు. ఇప్పటికే జిల్లాలో తాగునీటి ఇబ్బందులు పెరిగిపోయాయి. చిత్రావతి ఒట్టిపోవడంతో జిల్లాలోని ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలతోపాటు వైఎస్సార్ జిల్లాలోని పులివెందుల ప్రాంతాల ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం బుధవారం మధ్యాహ్నం స్థానిక రెవెన్యూ భవన్‌లో జరగనుంది.

పూడిక పేరుతో అన్యాయం

అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాలకు ప్రధాన నీటి వనరుగా ఉన్న తుంగభద్ర జలాశయం నుంచి అరకొర నీటిని విడుదల చేస్తుండడంతో నీటి పంపిణీలో న్యాయం చేకూరడం లేదు. ప్రాజెక్ట్ కర్ణాటకలో ఉండడం వల్ల ఆ ప్రాంత రైతులకు ఎక్కువ శాతం లబ్ధి చేకూరుతోంది. జలాశయం ద్వారా హెచ్చెల్సీకి 32.05 టీఎంసీల నీరు అందాల్సి ఉంది. అయితే జలాశయంలో పూడిక చేరిక, ఉపరితల ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు సాకుగా చూపుతూ నీటి కేటాయింపుల్లో కర్ణాటక ప్రభుత్వం భారీగా కోత పెడుతోంది. సగటున 22 టీఎంసీల నీరు కూడా జిల్లాకు అందకుండా పోతోంది. ఫలితంగా జిల్లాలో హెచ్చెల్సీ ఆయకట్టు నానాటికీ తీసికట్టులా మారుతోంది. 1.80 లక్షల ఎకరాల ఆయకట్టులో 50 వేల ఎకరాలు కూడా సాగుకు నోచుకోవడం లేదు.

20 రోజులు మాత్రమే నీటి విడుదల

హెచ్చెల్సీ ప్రధాన కాలువ కర్ణాటకలో 100 కిలోమీటర్ల మేర ఉంది. 105 కిలోమీటర్ వద్ద జిల్లాలోకి అడుగుపెడుతుంది. జలాశయంలో 40 టీఎంసీల సామర్థ్యం దాటితో నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తుంటారు. ఏటా జూన్, జులైలో నీటి విడుదల జరుగుతుండేది. ఈ సారి మాత్రం ఆగస్టు ముగుస్తున్నా నీళ్లు విడుదల చేయలేదు. తాజాగా ఆరుతడి పంటలు సాగు చేయడానికి సీజన్ దగ్గర పడడంతో బుధవారం నుంచి నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో జలాశయం నుంచి జిల్లాకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు సమాచారం అందించారు. అయితే ఇది కూడా కేవలం 20 రోజులు మాత్రమే నీటి విడుదల ఉంటుందని తేల్చి చెప్పారు.

కర్ణాటక ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాల వల్ల జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోనున్నారు.

ఐదేళ్లలో హెచ్చెల్సీకి వచ్చిన నీళ్లు

సంవత్సరం	వచ్చిన నీళ్లు (టీఎంసీలలో)
2012-13	19.247
2013-14	26.455
2014-15	22.520
2015-16	16.997
2016-17	10.327

ఇప్పటి వరకు

రెండేళ్లుగా బీళ్లు

నీళ్లుంటే బంగారు పంటలు పండే ఆయకట్టు భూములు రెండేళ్లుగా బీళ్లు పడ్డాయి. కనీసం ఆరుతడి పంటలు కూడా పండించుకోలేని దుస్థితి నెలకొంది. ప్రతి ఏటా ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా నీటి విడుదల చేయాలని టీబీబోర్డు అధికారులను జిల్లా అధికారులు కోరడం.. వారు పెడచెవిన పెట్టడం పరిపాటిగా మారుతోంది. దీనికి తోడు కర్ణాటకలోని హెచ్చెల్సీ ప్రధాన కాలువ 100 కిలోమీటర్లు మేర ఆ రాష్ట్ర రైతుల జలచౌర్యానికి అడ్డు లేకుండా పోతోంది.

విద్యా సమాచారం..

విద్యార్థులకు హిందీ వ్యాసరచన పోటీలు

అనంతపురం ఎడ్యుకేషన్: హిందీ దివస్(హిందీ భాషా దినోత్సవం)ను పురస్కరించుకుని విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పగడాల లక్ష్మీనారాయణ తెలిపారు. హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలకు 6, 7, 8 తరగతుల విద్యార్థులు జూనియర్స్ విభాగంలో, 9, 10 తరగతుల విద్యార్థులు సీనియర్స్ విభాగంలో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. 'హిందూస్థాన్ మే ధర్మ్ నిర్పేక్షత ఏవం హిందీ భాషా' అనే అంశంపై సెప్టెంబర్ 4న హిందీ మాధ్యమంలో వ్యాసరచన పోటీ ఉంటుందని వివరించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 3లోగా అనంతపురంలోని హిందీసేవాసదన్ కార్యాలయంలో నేరుగా లేదా, 98487 83787, 99128 58009 నంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఇన్ అడ్వాన్స్‌డ్ కాన్వొకేషన్ దరఖాస్తుకు అనుమతివ్వండి


రిజిస్ట్రార్‌కు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థి నాయకులు

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇన్‌అడ్వాన్స్‌డ్ కాన్వొకేషన్ దరఖాస్తుకు అనుమతివ్వాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌బాబుకు సోమవారం వినతి పత్రం అందచేశారు. కాన్వొకేషన్ దరఖాస్తుకు ఈ ఏడాది జులై 31న గడువు ముగిసిందని వారు వివరించారు. అయినప్పటికీ ఇన్‌అడ్వాన్స్‌డ్ కాన్వొకేషన్ ఇవ్వడానికి ఆధారాలు ఇవ్వాలని పరీక్షల విభాగం అధికారులు కోరుతున్నారన్నారు. పొరుగు వర్సిటీలలో పీజీ పూర్తి చేసి సర్టిఫికెట్లు కావాలంటే.. డిగ్రీ కాన్వొకేషన్ సర్టిఫికెట్ అనివార్యమైన నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు క్రాంతికిరణ్, జయచంద్రా రెడ్డి, పి.హేమంత్ కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్టీఏ కార్యాలయం వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేత

అనంతపురం సెంట్రల్: రోడ్డు రవాణాశాఖ కార్యాలయం ఎదుట ఉన్న జిరాక్స్ సెంటర్లను ఆ శాఖ అధికారులు మంగళవారం మూతవేయించారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆర్టీఏ సేవలు ఆన్‌లైన్ అవుతున్న నేపథ్యంలో కార్యాలయం సమీపంలో ఏజెంట్లెవరూ ఉండరాదంటూ డీటీసీ సుందర్‌వద్దీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిరాక్స్ సెంటర్ల వద్ద ఏజెంట్ల హడావుడి కనిపిస్తోందనే కారణంతో కార్యాలయం ఎదుట ఉన్న కొన్ని జిరాక్స్ సెంటర్లను మూతవేయించారు. సుందర్‌వద్దీ మాట్లాడుతూ... రవాణా శాఖలో పారదర్శక సేవలు అందించాలనే లక్ష్యంతో ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి అంశం ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందన్నారు. ఇకపై వాహనదారులను ఏజెంట్లు మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హరితవనంగా ఎస్కేయూ


ఒప్పంద పత్రాలను చూపుతున్న ఎస్కేయూ రిజిస్ట్రార్ సుధాకర్ బాబు, ఏపీయూజీ, బీసీఎల్ జోనల్ అధికారి దశరథరామి రెడ్డి

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని హరితవనంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సుధాకర్ బాబు అన్నారు. ఆదికవి నన్నయ్య వర్సిటీ (రాజమండ్రి), ద్రవిడియన్ వర్సిటీ (కుప్పం), ఎస్కేయూలలో పచ్చదనం, సుందరీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని చెప్పారు. ఇందులో భాగంగా ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీయూజీ, బీసీఎల్)తో ఎస్కేయూ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. ప్రాంతీయ వాతావరణ కేంద్రం వద్ద గల 10 ఎకరాల వర్సిటీ భూమిలో పచ్చదనం, సుందీరకరణ చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీయూజీ, బీసీఎల్ జోనల్ అధికారి దశరథరామి రెడ్డి, ఎస్కేయూ సూపరింటెండెంట్ ఇంజినీర్ వి.మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ-ఆఫీసుతో పారదర్శకత

మాస్టర్ ట్రైనర్ భాస్కర్‌నారాయణ


ఈ-ఆఫీసు విధానంపై అవగాహన కల్పిస్తున్న చట్టా భాస్కర్‌నారాయణ

అనంతపురం అర్బన్: ప్రభుత్వ ఉద్యోగుల్లో జబాబుదారీతనం పెపొందించడంలో భాగంగా ఈ-ఆఫీసు అమలు చేస్తున్నట్లు మాస్టర్ ట్రైనర్ భాస్కర్ నారాయణ తెలిపారు. ఈ-ఆఫీసు అమలుపై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మంగళవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో శిక్షణ నిర్వహించారు. ప్రతి రోజూ అందిన అర్జీలు, లేఖలను పీడీఎఫ్ రూపంలో స్కాన్ చేసి ఎలక్ట్రానిక్ రూపంలో మార్చడం ఎలా అనేది ఈ సందర్భంగా వివరించారు. ఈ-ఆఫీసులో అర్జీదారునికి రసీదు పంపడం, టపాల్ రిజిస్ట్రేషన్, ఫైలు నెంబరు తయారు చేయడం, నోట్‌ఫైల్ రాయడం, ముసాయిదా లేఖలు రాయడం, తదితర వివరాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఫైలును ఈ-ఆఫీసు ద్వారా పంపాలని, భౌతిక ఫైళ్లను తయారు చేయకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఈ-ఆఫీసు సిబ్బంది రవి, అభిలాశ్, అనిల్, శ్రీనివాస్, సిద్దు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిడుగు సేవలు చిరస్మరణీయం

జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి

అనంతపురం అర్బన్:

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు బాషా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి జాయింట్ కలెక్టర్‌తో పాటు జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, డీఆర్ఓ సి.మల్లీశ్వరిదేవి, సమాచార శాఖ ఏడీ కె.జయమ్మ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన గిడుగు రామ్మూర్తి జయంతి సభలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. తెలుగు భాష మరుగున పడిపోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కవి మధుశ్రీకి అధికారులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ విజయలక్ష్మి, సూపరింటెండెంట్లు వరదరాజులు, వరప్రసాద్, సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి

రోగాల కాలం



నిమోనియా, ఆస్తమాతో బాధపడుతున్న చిన్నారులకు చికిత్స అందిస్తున్న వైద్యులు

- చిన్న పిల్లలతో కిక్కిరిస్తున్న ఆస్పత్రులు
- జిల్లాలో పెరుగుతోన్న నిమోనియా కేసులు
- వాతావరణంలో మార్పులే కారణమంటున్న వైద్యులు
- జిల్లా వ్యాప్తంగా 537 కేసులు గుర్తింపు

ధర్మవరం అర్బన్:

వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. వర్షాలు కురియాల్సిన సమయంలో భానుడి ప్రతాపం చూపటం, ఇదే సమయంలో పగటి పూట ఉక్కపోత, రాత్రిళ్లు చల్లటి వాతావరణం ఉండటం రోగాలకు కారణమవుతోంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నపిల్లలు విషజ్వరాలతోపాటు నిమోనియా, ఆస్తమా వంటి వ్యాధులకు గురవుతున్నారు. దీంతో గత పదిరోజుల నుంచి జిల్లాలో చిన్నపిల్లల ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి.

జలుబుతో మొదలై...

తొలుత జలుబుతో మొదలై దగ్గుతో చివరకు నిమోనియాగా మారుతోంది. నిమోనియా తీవ్రత పెరగడంతో పలువురు పిల్లలు ఆస్తమా, ఫిట్స్‌కు గురవుతున్నారు. పగలు వేడిగా ఉండటం, రాత్రిళ్లు చల్లటి వాతావరణం ఉండటంతో పిల్లల శరీరం ఇందుకు తట్టుకోవడం లేదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. తేమ శాతం తగ్గటం, పెరగడం వల్ల గొంతు ఇన్ఫెక్షన్లు కూడా వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా ఆహార నియమావళిని పాటించకపోవడం వల్ల చిన్నపిల్లలు నిమోనియా బారినపడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.


537 కేసులు గుర్తింపు

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అధికారికంగా 537 నిమోనియా కేసులు నమోదయ్యాయి. ఇంకా ప్రైవేటు ఆస్పత్రుల్లో వందల సంఖ్యలో నిమోనియా కేసులు నమోదవుతున్నాయి. కొంత మంది వైద్యులు కేవలం దగ్గు, జలుబుగానే వైద్యం చేస్తున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు

- వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నందున సాధ్యమైనంత వరకు పిల్లలను బయట తిప్పకూడదు.
- చల్లటి పదార్థాలు, చల్లని నీరు తాగించకూడదు. సాధ్యమైనంత వరకు గోరువెచ్చటి నీటిని మాత్రమే తాగించాలి.
- చల్లటి గాలి తగలకుండా దలసరి దుస్తులు వేయాలి.
- ఒక రోజులో జలుబు, దగ్గు తగ్గకుంటే చిన్న పిల్లల వైద్యులను సంప్రదించాలి.

కేసులు పెరుగుతున్నాయి



నిమోనియా, ఆస్తమాతో బాధపడుతున్న పిల్లల కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. చలికాలంలో రావాల్సిన కేసులు ఈ సీజన్‌లో వస్తున్నాయి. 2010, 2014లో ఇదే తరహా కేసులు వచ్చాయి. తిరిగి ఈ ఏడాది కేసులు గణనీయంగా నమోదయ్యాయి. గడిచిన 10 రోజుల్లో నిమోనియా, ఆస్తమా కేసులు ఎక్కువగా వచ్చాయి. అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు కూడా నిమోనియా సోకుతోంది. **– డాక్టర్ బి.వి.సుబ్బారావు, చిన్నపిల్లల వైద్యుడు, ధర్మవరం**

ఏమాత్రం అశ్రద్ధ చేయొద్దు



చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రికి చాలా నిమోనియా, ఆస్తమా కేసులు వస్తున్నాయి. ఇందులో చాలా కేసులు క్లిష్టమైనవిగా ఉంటున్నాయి. కొద్దిపాటి జలుబు, దగ్గు మొదలుకాగానే జాగ్రత్త పడటం మంచిది. జిల్లా వ్యాప్తంగా 537 కేసులను వైద్యులు గుర్తించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వీటి సంఖ్య వందలకు దాటింది. **– డాక్టర్ యుగంధర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ధర్మవరం**

డీఎం పెంచలయ్యను సస్పెండ్ చేయాలి

- మహా ధర్నాలో ఈయూ రాష్ట్ర నాయకులు



మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ నరసయ్య

కళ్యాణదుర్గం: కార్మికుల పట్ల కక్ష సాధింపులు, మహిళా కండక్టర్లను అవమాన పరిచేలా వ్యవహరిస్తూ పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్న స్థానిక ఆర్టీసీ డీఎం పెంచలయ్యను సస్పెండ్ చేయాల్సిందేనని ఈయూ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ కార్మికుల వేధింపులకు నిరసనగా ఈయూ ఆధ్వర్యంలో మంగళవారం డిపో వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈయూ రీజినల్ అధ్యక్షుడు జీవైపీ రావు అధ్యక్షతన జరిగిన మహాధర్నాకు నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ శేఖర్, జిల్లా కార్యదర్శి పీఎస్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి పీవీ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను వేధిస్తున్న డిపో మేనేజర్ పెంచలయ్యని సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలన్నారు. చర్యలు తీసుకునే దాక పోరాటం ఆగదన్నారు. మహిళా కండక్టర్లకు నెలకు మూడు రోజులు సెలవు ఇవ్వాలని నిబంధన ఉన్నా అమలు చేయడం లేదన్నారు. కార్మికులను డిపో స్పేర్‌లో ఏడు రోజుల కన్నా ఎక్కువ ఉంచకూడదనే నిబంధనలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విపరీతమైన పనిభారం, పక్షపాత ధోరణి సరైంది కాదన్నారు. డీఎంపై చర్యలు తీసుకునే విషయమై ఎండీ దగ్గరకు వెళ్లి చర్చిస్తామన్నారు. ధర్నాలో కార్మికులకు మద్దతుగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సంజీవప్ప, పట్టణ కార్యదర్శి అశ్వర్థ, ఈయూ రాష్ట్ర కార్యదర్శులు కె కె మూర్తి, నాగమణి, డిపో కార్యదర్శి ముత్యాలన్న, డిపో అధ్యక్షుడు గంగప్ప, సలహాదారుడు టీకే మూర్తి, ప్రచార కార్యదర్శి ఉమాకాంత్‌రెడ్డి, జిల్లాలోని 13 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పురాతన నాణేలు స్వాధీనం

అనంతపురం సెంట్రల్: కర్ణాటకలోని బీజాపూర్ కోటలో తవ్వకాల్లో బయటపడిన పురాతన నాణేలను విక్రయించేందుకు సిద్ధపడ్డ నిందితుడు బెస్త కరుణాకర్‌బాబును నాల్గవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో పాత నేరస్తుడుగా ఉన్న సదరు నిందితుడు బుధవారం తపోవనం బస్‌స్టాప్ వద్ద పురాతన నాణేలతో ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని నుంచి అమ్మవారి విగ్రహం, మత్తు పానీయం సేవించే పాత్ర, , రాగి బిందె, 822 రాగి నాణెలు స్వాధీనం చేసుకున్నట్లు నాలగ్వ పట్టణ సీఐ శ్యామరావు వెల్లడించారు. నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు వివరించారు.

మొండి బకాయిలు రికవరీ చేయడమే లక్ష్యం

- ఏపీజీబీ ఆర్‌ఎం జయసింహరెడ్డి

ఉరవకొండ: అనంతపురం రీజన్ పరిధిలో ఉన్న మొండి బకాయిలను త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆర్‌ఎం జయసింహా రెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండ ఏపీజీబీ బ్యాంకును ఆర్‌ఎం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వెంకటేష్‌లు, రికవరీ అధికారి ఓబుళేసులతో కలిసి ఆర్‌ఎం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ యేడాది రూ.800 కోట్లను రైతులకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో వంద శాతానికి పైగా రూ.900 కోట్లు అందించామన్నారు. మహిళా సంఘాలకు రూ.497 కోట్లు రుణలక్ష్యం పెట్టుకొని 90 శాతం రుణాలు అందించామన్నారు. రైతులకు సంబంధించిన పంటల బీమా 97 వేల మంది రైతులకు రూ. 87 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. రీజన్ పరిధిలో డ్వాక్రా సంఘాల మొండి బకాయిలు ఎక్కువగా ఉన్నాయని, వాటి రికవరీ పై దృష్టి పెడతామన్నారు.

1049 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

అనంతపురం అగ్రికల్చర్: జిల్లావ్యాప్తంగా 6,137 మంది రైతులకు 1,049 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసినట్లు మంగళవారం వ్యవసాయ శాఖ జేడీ శ్రీరామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకూ 20,745 మంది రైతులకు 4,686 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని చెప్పారు. బుధవారం కూడా పంపిణీ కొనసాగుతుందని శ్రీరామ్మూర్తి తెలిపారు.



ధర్మవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అధికారులు, బ్యాంకు మేనేజర్లు చేయాల్సిన ఈ ఇంటర్వ్యూలను టీడీపీ నాయకుడు రాఘవరెడ్డే చేయడంతో దరఖాస్తుదారులంతా ఆందోళన చెందుతున్నారు. - ధర్మవరం రూరల్

టీడీపీని మట్టికరిపిద్దాం

- నవరత్నాలను గడప గడపకూ తీసుకెళ్దాం
- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే అధికారం
- వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త ఉషాశ్రీచరణ్



మాట్లాడుతున్న సమన్వయకర్త ఉషాశ్రీచరణ్



హాజరైన నాయకులు, కార్యకర్తలు

కళ్యాణదుర్గం: అబద్దాలు చెప్పడం, అన్ని వర్గాలను మోసం చేయడం సీఎం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని 2019 సాధారణ ఎన్నికల్లో ఆయన పాపం పండక తప్పదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మంగళవారం నవరత్నాల సభ నిర్వహించారు. మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉషాశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో వందల కోట్లు వెదజల్లి, అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు సిగ్గులేని మాటలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సర్వసాధారణమని దీనిని ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల ప్రయోజనాలను గడప గడపకూ చెప్పాలన్నారు. ఇందులో భాగంగానే బూత్ కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులను నియమించడం జరిగిందన్నారు. అందరూ గ్రామాల్లో బాగా పనిచేసి జగనన్నను సీఎం చేయడానికి పాటు పడాలన్నారు. చంద్రబాబు డబ్బు, అధికారంతో లక్ష్య సాధన కోసం పనిచేస్తే.. జగనన్న విలువలతో రాజకీయాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. సెప్టెంబర్ 5, 6న బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్‌లో వైఎస్సార్ కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 2 నుంచి 22 వరకు విజయశంఖారావం కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలో జరిగే కార్యక్రమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతారన్నారు. అదే నెల 27న ఇడుపులపాయ నుంచి పాదయాత్ర మొదలు పెడతారని చెప్పారు. అనంతరం మండలాల కన్వీనర్లు సోమనాథ్‌రెడ్డి, రామాంజినేయులు, సత్యనారాయణ శాస్త్రి, గోపారం శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నాయకుడు అతావుల్లా, సింగిల్ విండో అధ్యక్షుడు బాబురెడ్డి, మాజీ సర్పంచు మొగలి సత్యనారాయణరెడ్డి, యూత్ విభాగం నాయకుడు భీమేష్‌లు మాట్లాడారు. నవరత్నాల కార్యక్రమాలపై సభలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు హరినాథ్‌రెడ్డి, వెంకటేశులు, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ప్రచార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజ స్వామి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామచంద్ర, నాయకులు ప్రసాద్ రెడ్డి, గాజుల అంజి, ఆనంద్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్షావలి, నారాయణస్వామి, నరేష్, హనుమంతు, సర్పంచులు హరినాథ్, గంగాధర, నాయకులు మారుతీ, సేవాదల్ అధ్యక్షుడు గుప్తా, నాగన్న, మాజీ సర్పంచు గంగాధర, బీటీ రాము, ఎంఎస్‌ఎఫ్ రాజు, పరమేశ్వరప్ప, కాలిక్ తదితరులు పాల్గొన్నారు.

మహాకాయా..

శింగనమల చెరువులో నిమజ్జనం చేసిన వినాయకులు



వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న కళాకారులు



నిమజ్జనం ప్రదేశంలో భక్తులకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆలూరి సాంబశివారెడ్డి, ఎస్‌ఆర్‌ఐటీ సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి



శింగనమల చెరువులో వినాయకుడి విగ్రహాన్ని క్రేన్‌తో నిమజ్జనం చేస్తున్న దృశ్యం





శోభాయాత్రలో యువత కేరింత

మట్టి వినాయకుల ప్రాశస్త్యాన్ని పెంచుతాం: మేయర్

అనంతపురం కల్చరల్: మూడున్నర దశాబ్దాలుగా సాగుతున్న వినాయక ఉత్సవాలను రానున్న రోజుల్లో మరింత ఘనంగా మట్టి వినాయకులతో నిర్వహిస్తామని మేయర్ స్వరూప వెల్లడించారు. సప్తగిరి సర్కిల్ వినాయక చౌక్ వద్ద జరిగిన నిమజ్జనోత్సవ కార్యక్రమంలో మేయర్ మాట్లాడారు. ప్రత్యేక పరిస్థితుల్లో వినాయక నిమజ్జనాన్ని ఈసారి నగరంలో కాకుండా శింగనమల చెరువులో నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు కాస్త బాధగా ఉన్నా...రానున్న రోజుల్లో ఇలాంటి ఇబ్బందులు కలగవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇన్నేళ్ల ఉత్సవాల నిర్వహణలో దైవ భక్తిని దేశభక్తిగా మార్చడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను చేపడుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు హితం కలిగించే మట్టి వినాయకుల పాశస్త్యాన్ని మరింత పెంచుదామని పిలుపునిచ్చారు. అంతకుముందు శోభాయాత్ర ప్రారంభానికి గుర్తుగా కాషాయ పతాకాన్ని ఎగురవేశారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

అంతకుముందు మాట్లాడిన ప్రముఖ కవి పొద్దుటూరు ఎల్లారెడ్డి హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. సంఘవిద్రోహ శక్తులు పెట్రేగిపోతున్న ఈ తరుణంలో దేశరక్షణ కోసం యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు హిందూ సంస్థల ప్రతినిధులు పరుచూరి రమేష్, జంగటి అమర్‌నాథ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులతో పాటు కళాశాల స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి బంగారు పతకాలను అందించారు.



కదిరిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

రాజహంస అపార్ట్‌మెంట్ వద్ద రంగులు పూసుకుంటున్న మహిళలు






ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తున్న చిన్నారులు, మహిళలు



కదిరి: ముత్యాలచెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం



రాప్తాడు మండలం చిన్నయనగర్ బీసీ కాలనీ యువత నృత్యాలు




కలుద్దాం

ంం...జనం..నిమజ్జనం
ప్ప దరువులు...
ువకుల కేరింతలు..
లాటాలు... కళాకారుల నృత్యాలు..
ిదేవుని ఉత్సవానికి
ంత జనసంద్రమైంది...
రంతా ఏకమై గౌరీనందనుడిని
ంగఒడి చేర్చింది.

ు రోజుల పాటు పూజలందుకుతున్న ్నశ్వరుడు మంగళవారం నిమజ్జ నికి తరలి వెళ్లాడు. అనంతపురంతో టు కదిరి, తాడిపత్రి పట్టణాల్లోనూ భాయాత్రగా కమనీయంగా సాగింది. ధ కళారూపాల కోలాహలం మధ్య నాథుడిని గంగ ఒడికి చేర్చారు. ి కొరత కారణంగా అనంతపురం ని వినాయక విగ్రహాలను 20 కిలో టర్ల దూరంలో ఉన్న శింగనమల ువులో నిమజ్జనం చేశారు.

- అనంతపురం కల్చరల్


శింగనమల చెరువులో నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం


నిమజ్జన వేడుకల సభలో ప్రసంగిస్తున్న ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి


వాహనం ముందు భక్తుల ఆనందోత్సాహం


తాడిపత్రి టౌన్: తాడిపత్రిలోని కర్ణాటక బ్యాంక్ వద్ద గణనాథుల శోభాయాత్ర




శింగనమల చెరువువద్ద నిమజ్జనాన్ని తిలకిస్తున్న భక్తులు


తాడిపత్రి టౌన్: జయనగర్ కాలనీలో ఉట్టి కొడుతున్న యువకులు


మల చెరువులో వద్ద నిమజ్జనం అనంతరం సెల్ఫీలు దిగుతున్న దృశ్యం

● గణపతి లడ్డు @ రూ.76 వేలు

వినాయక చవితిని పురస్కరించుకుని ఉరవకొండలోని రంగావీధిలో కాణి పాక వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువుదీర్చిన గణనాథుడిని మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్వామి వద్ద ఉంచిన లడ్డును వేలం వేయగా అదే వీధికి చెందిన నాగభూషణం రూ. 76 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. అదే సమయంలో వినాయ కుడికి కప్పిన శాలువను రూ. 33 వేలకు సూర్యనారాయణ, కండువాను రూ. 10,500కు విజయ్‌కుమార్ దక్కించుకున్నారు.

– ఉరవకొండ:


లడ్డును దక్కించుకున్న భక్తుడిని అభినందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

అనంతపురం । బుధవారం । ఆగస్టు । 30 । 2017 సాక్షి

పాడి-పంట

నామాల పురుగు నివారణతోనే దిగుబడి

ఆముదంలో సమగ్ర సస్యరక్షణ తప్పనిసరి



నామాలపురుగు ఆశించడంతో దెబ్బతిన్న ఆముదం

కళ్యాణదుర్గం కేవీకే కోఆర్డినేటర్ జాన్‌సుధీర్

అనంతపురం అగ్రికల్చర్:

ఇపుడు కురుస్తున్న వర్షాలకు ఆముదం పంట ఆశాజనకంగా ఉన్నందున మంచి దిగుబడుల కోసం సమగ్ర పోషక, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.జాన్‌సుధీర్, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజేష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 నుంచి 20 మండలాల్లో కొంచెం ఎక్కువ విస్తీర్ణంలో మరో 15 మండలాల్లో కొంత విస్తీర్ణంలో ఆముదం పంట వేశారన్నారు. మొత్తమ్మీద చూస్తే జిల్లాలో దాదాపు 14 వేల హెక్టార్లలో ఆముదం పంట సాగులో ఉందని తెలిపారు.

పోషక, సస్యరక్షణ చర్యలు

జూన్, జూలైలో వేసిన ఆముదం పంటకు ఇటీవల కురిసిన తేమను ఉపయోగించుకుని ఎకరాకు 25 కిలోల యూరియా చెట్ల మొదళ్ల దగ్గర పైపాటుగా వేసుకోవాలి. దీంతో చెట్లు ఏపుగా పెరగడంతో పాటు దిగుబడి పెరుగుతుంది. పొలంలో వరుసల వెంబడి తల్లిసాలు (గొడ్డుసాలు) దున్నుకుంటే తేమ శాతాన్ని పెంచుకోవచ్చు. ఈ సమయంలో లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. ఈ పురుగులు తొలిదశలో ఆకులను గీకి తర్వాత దశలో రంధ్రాలు ఏర్పాటు చేసుకుని తింటాయి. పెరిగిన లద్దె పురుగులు భూమిలో లేదంటే కింద పడిన ఆకుల్లో ముడుచుకుని కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. సెప్టెంబర్ నెలలో ఎకరాకు 50 వేల ట్రైకోగ్రామా పరాన్న జీవులు పొలంలో వదిలితే నామాల పురుగు ఉనికి, ఉధృతిని నివారించుకోవచ్చు. నామాల పురుగుల నివారణకు మొదటి దశలో 5 మి.లీ వేపనూనె లేదా 1.5 గ్రాములు అసిఫేట్ లేదా 2 మి.లీ ప్రొపినోఫాస్ లేదా 1 మి.లీ నొవాల్యురాన్ లేదా 1.5 గ్రాములు థయోడికార్బ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగులు పెద్దవైనపుడు వాటిని ఏరి నాశనం చేసుకోవాలి. ఎకరా పొలంలో 10 వరకు పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకుంటే పక్షులు వచ్చి పురుగులు తినేస్తాయి. పంట కోత తర్వాత పొలంలో చెత్తను కాల్చివేస్తే కోశస్థదశలో ఉన్న నామాల పురుగులను నివారించుకోవచ్చు.

దానిమ్మ సాగుపై రేపు శిక్షణ

అనంతపురం అగ్రికల్చర్: దానిమ్మ తోటల్లో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రేపు (గురువారం) స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ డీడీ బీఎస్ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ ఎస్.చంద్రశేఖర్‌గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి.శ్రీనివాసులు, డాక్టర్ విజయశంకరబాబు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరియా, మచ్చ తెగులు సోకే అవకాశం ఉన్నందున నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్యం, ఇతరత్రా సాగు పద్ధతుల గురించి తెలియజేస్తారన్నారు. వివరాలకు... 08554–270430, 81420 28268 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు రైతు సదస్సు

అనంతపురం అర్బన్: పాలకుల నిర్లక్ష్యంతో తాగు, సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాలన్న డిమాండ్‌తో బుధవారం పుట్టపర్తిలో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సి.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సదస్సులో రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమాజ రుగ్మతలు రూపుమాపేదే సాహిత్యం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రెక్టార్ లజిపతిరాయ్

ఎస్కేయూ: సమాజ రుగ్మతలను రూపుమాపేదే సాహిత్యమని ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్ అన్నారు. కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జెన్నే వైష్ణవి భాషా సాహిత్య వేదిక సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి రెక్టార్ లజపతిరాయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు తెలుగు మాధ్యమంలో విజ్ఞాన సముపార్జన కొనసాగించాలన్నారు. దీంతో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం తెలుగు భాషా విశిష్టతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ జి.ఆంజనేయులు, జెన్నే వైష్ణవి, భాషా సాహిత్య వేదిక కో ఆర్డినేటర్ నాగేంద్ర పాల్గొన్నారు.

గోపాలమిత్రల సమస్యలు పరిష్కరించండి

అనంతపురం అగ్రికల్చర్: గోపాల మిత్రలు తమ సమస్యను జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ గోపాలమిత్రలు మంగళవారం 11వ రోజు స్థానిక పశుశాఖ జేడీ కార్యాలయం ముందు ధర్నా కొనసాగించారు. ఈ క్రమంలో జిల్లాకు వచ్చిన మంత్రి దేవినేనికి వారు వినతిపత్రం అందజేశారు.

49 మండలాల్లో వర్షం

- నాలుగు రోజుల్లో వర్షసూచన

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం కూడా జిల్లాలోని 49 మండలాల పరిధిలో 3 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. పెద్దపప్పూరు 36.3 మి.మీ, తాడిపత్రి 21.4 మి.మీ, గుంతకల్లులో 14.6 మి.మీ, గార్లదిన్నెలో 11.6 మి.మీ, యాడికిలో 10.5 మి.మీ వర్షం కురిసింది. డి.హిరేహాళ్, వజ్రకరూరు, గుత్తి, పెద్దవడుగూరు, శింగనమల, పామిడి, కూడేరు, ఉరవకొండ, కనేకల్లు, గుమ్మఘట్ట, పుట్లూరు, రామగిరి, చెన్నేకొత్తపల్లి, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం, అమరాపురం, రొళ్ల తదితర మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. 14 మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదు. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ కాగా ఇప్పటికే 96.3 మి.మీ నమోదైంది. ఈ ఖరీఫ్‌లో ఇప్పటివరకు 215 మి.మీ గానూ 13 శాతం తక్కువగా 186.5 మి.మీ వర్షపాతం నమోదైంది.

వర్షసూచన: రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నాయని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి, డాక్టర్ బి.సహదేవరెడ్డి, సేద్యపు విభాగపు శాస్త్రవేత్త వై.పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు 4 నుంచి 26 మి.మీ మేర వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయన్నారు. గంటకు 6 నుంచి 9 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

సాగుకు సాంకేతికత జోడించాలి

- జేఎన్‌టీయూ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, హాజరైన అధికారులు, రైతులు

బుక్కరాయసముద్రం (శింగనమల): మారిన పరిస్థితులకనుగుణంగా సాగులో సాంకేతికతను ఉపయోగిస్తేనే దిగుబడులు సాధ్యమవుతాయని జేఎన్‌టీయూ(ఏ) ప్రొఫెసర్ డాక్టర్ హేమచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో కోర్డినేటర్ డాక్టర్ లక్ష్మిరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ''సంకల్పంతో సిద్ధి'' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాలు లేక...వరుస కరువులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాకు సాగునీరు లేక పొలాలన్నీ బీళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి రైతులు వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రైతులు ఏ యూనివర్శిటీల్లో చదువుకోక పోయినా శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు ఆలోచనలకు దీటుగా విజ్ఞానం కలిగి ఉన్నారన్నారు. వారికి ఆధునిక టెక్నాలజీ గురించి అవగాహన కల్పిస్తే బంగారు పంటలు పండిస్తారన్నారు. ఆ దిశగా శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం రైతులకు సోలార్ సిస్టింలు అందజేస్తే విద్యుత్ లేకుండా పంటలు పండించుకోవచ్చన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వినిపించి రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీరామమూర్తి, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ డీన్ డాక్టర్ ఎల్లమందారెడ్డి, నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏడీఆర్ డాక్టర్ గోపాల్‌రెడ్డి, రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం అధిపతి డాక్టర్ రవీంద్రారెడ్డి, రెడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.



తాత్కాలిక బావిలో నిమజ్జనం

- గణపయ్యకూ తప్పని నీటికష్టం

రాయదుర్గం: ఐదురోజులుగా భక్తితో పూజలు చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు నీళ్లు కరువయ్యాయి. దీంతో రాయదుర్గం వాసులంతా తీవ్రంగా మదనపడ్డారు. అందరూ బాగా ఆలోచించి కణేకల్లు రోడ్డులోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తాగునీటి పథకం ట్యాంకు వద్ద తాత్కాలికంగా ఓ బావిని తవ్వారు. పట్టణంలో ఉన్న విగ్రహాలను లెక్కించి, వాటిని నిమజ్జనం చేయడం కోసం 20 అడుగుల లోతు, 20 అడుగుల పొడవు , వెడల్పుతో తాత్కాలికంగా బావిని తవ్వారు. ఆ బావిలోకి ట్యాంకర్ల ద్వారా నీటిని నింపారు. అందులోనే పట్టణంలోని 20 పెద్ద విగ్రహాలు...25 చిన్న విగ్రహాలను నిమజ్జనం చేశారు. వాస్తవానికి ఏటా వినాయక విగ్రహాలను కణేకల్లు హెచ్చెల్సీలో నిమజ్జనం చేసేవారు. అయితే ఈ సంవత్సరం తుంగభద్ర ప్రాజెక్టు నిండక పోవడంతో హెచ్చెల్సీ కి నీటిని విడుదల చేయలేదు. దీనికి తోడు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులు, కుంటలు ఎండిపోవడంతో గణపయ్యకు నీటి గండం ఏర్పడింది.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LEASE / RENT

■ ATP, హౌసింగ్ బోర్డ్ – వెంకటేశ్వర నగర్, 2వ లైన్ విశాలమైన తూర్పు ఫేస్ 2 BHK, కారు పార్కింగ్ సౌకర్యంతో నివాసానికి / ఆఫీస్‌కు Lease / Rent కు కలదు. సెల్ : 9849463347. [A-597608]

TO-LET

■ రుద్రంపేట రిలయన్స్ ఆఫీస్ Back side.14 cents Gowdon కలదు. Factory, ఇతర అవసరములకు బాడుగకు ఇవ్వబడును. Con: 9908844099 [C-860771]

Education

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజిల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

ఉచిత శిక్షణ-వసతి

■ ఆర్మీ, S.S.C., R.P.F.కు దరఖాస్తు చేసుకున్న యువతీ యవకులకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ, ఫిజికల్ ట్రైనింగ్, వసతి కల్పించబడును. సంప్ర. 9676042701, 9550272265. [A-597615]

DISTANCE EDUCATION

■ ఒకే సం॥లో S.S.C, ఇంటర్, డిగ్రీ మొ॥ కోర్సులు పూర్తి చేయు అద్భుత అవకాశం గలదు. వివరాలకు:- చేతన ఓపెన్ స్కూల్ & కాలేజ్, ఆలమూరు రోడ్, రుద్రంపేట, ATP. సెల్: 9490404897, 9490979177. [A-8496]

DMLT (ల్యాబ్ టెక్నీషియన్)

■ 2 సం॥ కోర్సునకు గత 20 సం॥ల నుంచి అద్భుత విజయాలు సాధిస్తున్న SEEDS పారామెడికల్ కాలేజ్ నందు 2017-18 సం॥నకు అడ్మిషన్స్ జరుగుతున్నవి. అర్హత: ఏదైనా ఇంటర్ పాస్, అర్హులైన SC, ST, BC, EBC మైనార్టీలకు స్కాలర్‌షిప్ గలదు. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సంప్ర॥ Dr. A. కేశన్న, SEEDS పారామెడికల్ కాలేజ్, కమలానగర్, ATP. Cell: 94402 55034, 73308 65311, Ph: 08554-220110. [A-3332]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-2567]

Services

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

ASTROLOGY

■ వారణాశి కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 2 గంటలలో పరిష్కారం చూపబడును. స్త్రీ, పురుష వశీకరణ 100% గ్యారంటీ. పండిట్ ధ్యాన్‌దేవ్‌భట్: 98458 34830. [V- 596945]

BUSINESS OFFER

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-170]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు రూ. 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. కొంటాం. నో చార్జెస్.శ్రీ మాధా కేండిల్స్. Cont : 75501 73997/75501 73998. [V- 680261]

Wanted

WANTED

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హెల్పర్స్ కా॥. వ: 18-30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12-14,500 సాత్విక (ఎ) ప్రైజెస్, రెజిమెంటల్ బజార్, Sec. 8187842675. [H-691552]

■ జాబ్స్... జాబ్స్... జాబ్స్... ప్యాకర్స్, పికప్ బాయ్స్, డెలివరీ బాయ్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ M/F అర్జెంటుగా కావలెను. జీతం: 10 – 13 వేలు. జాబ్ లొకేషన్ @ బెంగుళూర్, యలహంక. Ph: 8297269022. [A-8499]

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ తాడిపత్రి నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 5.6'' ఎత్తు. 10th పాస్/ఫెయిల్, తాడిపత్రి టౌన్ వాసులకు మాత్రమే. జీతం + ESI, P.F. అదనం. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-597614]

■ మా షాపు యందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th / ఇంటర్ / ITI. జీతం: 6,000/- + కమీషన్. సంప్ర॥ మంజునాథ్ హోం ప్రాడక్ట్స్, Shop No: 39, మునిసిపల్ కాంప్లెక్స్, అనంతపురం. సెల్: 9885900945. [A-3338]

■ అనంతపురం మరియు ఇతర నగరాలలో పని చేయుటకు టీచర్స్, లెక్చరర్స్, వార్డెన్స్, అటెండర్స్ అర్జెంటుగా కావలెను. విద్యార్హతలు 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech., M.Tech., MBA, MCA. శివసాయి జాబ్ కన్సల్టెన్సీ, విద్యుత్‌నగర్ మెయిన్ రోడ్, అనంతపురం. 9391005029, 7780540266. [A-8494]

■ ఉపాధి అవకాశాలు : 10th, Inter, డిగ్రీ, ITI డిప్లొమా, ఒకేషనల్ చదివిన 30 సం॥లోపు వారు కావలెను. స్త్రీ/పు లకు ఉద్యోగ అవకాశాలు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 9866583647 [M-855893]

■ ఉద్యోగాలు: 10th, ఇంటర్, డిగ్రీ చదివిన 28 సం.లోపు నిరుద్యోగ యువతీ యువకులకు మా సంస్థలో పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కలవు. నోఫీజు, రూంఫ్రీ. 9177342337. [T-863200]

■ Hyd.లో ప్రముఖ కంపెనీలకై ఏరియాలో హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥గార్డ్స్ పనిచేయుటకు కావలెను. జీ: 15-18 వేలు, రూం+ భోజనం ఫ్రీ. చదువు లేకున్నా. సంప్ర: 1-138, బాలానగర్. 8125311173, 7330706940. [H-693536]

■ నిరుద్యోగ యువతీ / యువకులకు ఉపాధి అవకాశం. మా కంపెనీలో పార్ట్ / ఫుల్ టైంగా వర్క్ చేయుటకు 20 సం॥లు పైబడిన స్త్రీ/పు లు కావలెను. సంప్ర: 94937 32266, 85558 02714. [L-598759]

■ A well reputed educational group require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ ప్రముఖ 3 వీలర్ ఆటో షోరూమ్ – యోగనంది మోటార్స్, రుద్రంపేట బైపాస్, ATP వారికి కళ్యాణదుర్గం, తాడిపత్రి, ధర్మవరం బ్రాంచ్‌లకు మేనేజర్స్, "వర్క్ మేనేజర్స్" మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. & ATP బ్రాంచ్‌కి అనుభవం గల మేనేజర్, అకౌంటెంట్ కావలెను. ఆటోమొబైల్స్, సేల్స్ రంగంలో కనీసం 2, 3 సం॥ అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 7729990324, 7729990386, 08554-227733. [A-8497]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి


కురుబ నాగిరెడ్డి

అనంతపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాప్తాడు నియోజకవర్గానికి చెందిన కె. నాగిరెడ్డిని నియమించారు. రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన కురుబ నాగిరెడ్డి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. విద్యార్థి దశలోనూ పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. మానవ హక్కుల సంఘంలోనూ పదేళ్ల పాటు పని చేశారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ స్థాపించిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నారు. తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం పట్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఇతర నియోజకవర్గాల సమన్వయకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వై.శరణబసిరెడ్డిని నియమించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వీరి నియామకాలు చేపట్టారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

నెట్టికంటుడి హుండీ ఆదాయం రూ. 42 లక్షలు

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ ద్వారా రూ. 42.07 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ముత్యాలరావు తెలిపారు. ఈఓతో పాటు ఆలయ అణువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఏఈవో మధు ఇతర పాలకవర్గం ఆధ్వర్యంలో 24 హుండీలను లెక్కించారు. 42 రోజులకు గానూ రూ. 42,07,438 నగదుతో పాటు 28 గ్రాముల బంగారం, 1.6 కిలోల వెండిని భక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు. అలాగే అన్నదానం హుండీ ద్వారా రూ. 13,792 నగదును భక్తులు సమర్పించారన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆర్టీసీ సేవాసమితి , సత్యసాయి సేవాసమితి , హనుమాన్ సేవాసమితి సభ్యులు ,ఇతర భక్తులు పాల్గొన్నారు. పాలక మండలి సభ్యులు సతీష్ గుప్త, జగదీష్ ప్రసాద్, గుడిపాటి ఆంజనేయులు, వనగొంది విజయలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి తదితరులు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తాగునీటికి అత్యంత ప్రాధాన్యత

- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు


మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

అనంతపురం అర్బన్: ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో తాగునీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. పశుగ్రాసం కొరత రాకుండా చూడాలని కూడా చెప్పామన్నారు. తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాకు నీటిని బుధవారం విడుదల చేస్తున్నారని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మంత్రి పరిటాల సునీత, కలెక్టర్ జి.వీరపాండియన్‌తో కలిసి తాగునీరు, హౌసింగ్, నీరుప్రగతి, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రి దేవినేని మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి 1200 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేస్తున్నారని చెప్పారు. జిల్లాకు 500 క్యూసెక్కులు నీరు వస్తుందన్నారు. ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో నీటిని ఇస్తారన్నారు. శ్రీశైలం డ్యాంలో 800 అడుగులకు నీరు చేరగాన్నా మల్యాలకన్నా ముందే ముచ్చుమర్రి ద్వారా పీఏబీఆర్, ఎంపీఆర్, సీపీఆర్‌లకు నీటిని తీసుకొస్తామన్నారు.

శ్రీరామిరెడ్డి పథకానికి రూ.400 కోట్లు వెచ్చించినా పనులు నాసిరకంగా చేశారన్నారు. దీనిపై విచారణ నివేదిక ఇవ్వాలని ఆదేశించామన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలో రైతులకు సమన్యాయం చేయడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. తాగునీటి అవసరాలను తీర్చడానికి సీఆర్‌ఫ్ నిధుల నుంచి కాకుండా నాన్‌సీఆర్‌ఎఫ్ ద్వారా నిధులు అందిస్తే బోర్లు వేసి నీరందించేందుకు వీలువుతుందని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ జి.వీరపాండియన్ తెలిపారు.

సూర్యనారాయణ మృతి తీరని లోటు


సూర్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అనంతపురం అర్బన్: నాయీ బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరు సూర్యానారాయణ మృతి నాయీ బ్రాహ్మణులకు తీరని లోటని సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సి.లింగమయ్య అన్నారు. ఈ నెల 25న సూర్యానారాయణ గుండెపోటులో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సమాఖ్య జిల్లా కన్వీనర్ పెనకచర్ల బాలయ్య, నాయకులు గోవిందు, పురందర్, నారప్ప, రవి, కొల్లప్ప, అంజి, నాగరాజు పాల్గొన్నారు.

కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ

అనంతపురం టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలు అరికట్టడానికి తీసుకొచ్చిన కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ (కాజ్)పై ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ ఇచ్చారు. కాజ్ వెర్షన్ అప్‌డేట్ అయిన నేపథ్యంలో అనంతపురం, శింగనమల, తాడిపత్రి, గుత్తి, కణేకల్లు ప్రాజెక్టుల పరిధిలోని మాస్టర్‌ట్రైనర్స్, సూపర్‌వైజర్లకు యాప్ వినియోగాన్ని వివరించారు. ప్రీ స్కూల్, గ్రోత్ మానిటరింగ్, ఇమ్యునైజేషన్, అంగన్‌వాడీ నిర్వహణను తెలియజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ టెక్నికల్ ఏజెన్సీ శిక్షకుడు రమేశ్, ఇన్సిప్ కో ఆర్డినేటర్ సుధాకర్, బ్లాక్ కో ఆర్డినేటర్స్ ప్రసాదరావు, రామాంజనేయులు, యుగంధర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాగా బుధవారం కదిరిలో మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వనున్నారు.

మాతృభాషను పరిరక్షించుకుందాం

ఘనంగా మాతృభాషా దినోత్సవం



ఎస్కేయూలో తెలుగు భాష ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



విశాలాంధ్రలో గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న కవులు



తెలుగు తల్లి విగ్రహానికి నీరాజనాలర్పిస్తున్న భాషా సేవా సంఘాలు

అనంతపురం కల్చరల్: తేనె కన్నా మధురమైన తెలుగు భాషను పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు కవులు, రచయితలు పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు సాహితీ సంస్థలు తెలుగు తల్లికి పూలమాలలు వేశారు. డా.ఉమర్ ఆలీషా సాహితీ సమితి, సాహితీ స్రవంతి తదితర భాషా సేవా సంఘాల వారు ఉదయం జెడ్పీ రోడ్డులోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమర్ ఆలీషా సేవా సంస్థ ప్రతినిధులు రియాజుద్దీన్, షరీఫ్, ఆకుల రఘురామయ్య, సాహితీ స్రవంతి సూర్యనారాయణ రెడ్డి, రసూలు, కవులు మధురశ్రీ, నానీల నాగేంద్ర తదితరులు మాతృభాషా దినోత్సవ ప్రాధాన్యత గురించి ప్రసంగించారు. అదేవిధంగా తెలుగు భాషా సంరక్షణ సమితి, ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగుతల్లికి నీరాజనాలర్పించారు. సమితి అధ్యక్షుడు డా.నారాయణ నేతృత్వంలో తెలుగు తల్లి విగ్రహం వరకు కళాశాల, పాఠశాలల చిన్నారులు ర్యాలీ నిర్వహించారు.

ఎస్కేయూలో...

ఎస్కేయూ: మాతృభాషలో పట్టుసాధిస్తే ఏ భాషలోనైనా రాణించవచ్చని ఎస్కేయూ సైన్స్ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రంగస్వామి పేర్కొన్నారు. తెలుగు తులనాత్మక సాహిత్య శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ఆర్ సదాశివా రెడ్డి, తెలుగు విభాగం ఆచార్య బాలసుబ్రమణ్యం, న్యాయశాస్త్రవిభాగం ఆచార్య జ్యోతి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ పాఠశాలలో...

అనంతపురం రూరల్: కళ్యాణదుర్గం రోడ్డులోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో లూర్థురత్న, సునీత, లక్ష్మీకాంత, రమాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.


ఎస్వీ కళాశాలలో...

అనంతపురం కల్చరల్: కవిత్రయంలోని ఎర్రన మహాభారత పద్యాలు..పోతనామాత్యుని భాగవతం..నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా కలం నుంచి జాలు వారిన పద్యాలను విద్యార్థులు పాడి ఆకట్టుకున్నారు. మంగళవారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పాఠశాలల విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన, వక్తృత్వం వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి డీఈవో లక్ష్మీనారాయణ, ఏసీ గోవిందనాయక్ తదితరులు హాజరై మాట్లాడారు.అనంతరం క్రీసెంటు, ప్రసాద్, కేశవ రెడ్డి, రామన్ తదితర పాఠశాలల విద్యార్థులు అతిథుల చేతుల మీదుగా బహుమతులందుకున్నారు.

అనంతపురం కల్చరల్: తెలుగు భాషాకు ఎనలేని సేవలందించిన భాషా సేవకుడు గిడుగు రామ్మూర్తి చిరస్మరణీయుడని అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు మల్లెల నరసింహమూర్తి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక విశాలాంధ్రలో వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ చైర్మన్ గౌసుమొద్దీన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిగింది. డిప్యూటీ లైబ్రేరియన్ ఆదిలక్ష్మీ తదితరులు గిడుగుకు ఘనంగా నివాళులర్పించారు. జాయిన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో స్థానిక ప్రభాకరజీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో సూర్యనారాయణరెడ్డి, మహ్మద్ అంజాద్ తదితరులు ప్రసంగించారు.

అనంతపురం ఎడ్యుకేషన్: గిడుగు రామ్మూర్తి పంతుల జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులతో కళాశాల నుంచి టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పీఎల్ఎన్ రెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక సాయినగర్ కేశవరెడ్డి స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలుగు గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపల్ సులోచన, ఏఓ పాల్గొన్నారు. అలాగే తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా సంరక్షణా సమితి ఆధ్వర్యంలో స్థానిక జీసెస్‌నగర్‌లోని ఎస్వీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో స్థానిక మారుతీనగర్ కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవిందునాయక్, పాఠశాల ప్రిన్సిపల్ కవిత, డీన్ నీలిమా పాల్గొన్నారు.





ఎస్వీ కళాశాలలో మాట్లాడుతున్న డీఈవో లక్ష్మీనారాయణ, తెలుగు ఆకారంలో కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు

కమిషనర్‌ను కలసిన ప్రతినిధులు

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థలో కమిషనర్ పీవీవీఎస్ మూర్తిని బెంగళూరుకు చెందిన హెప్టాగోన్ కంటైనర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మణికంఠ రాజు, ప్రజ్వల్ మంగళవారం కలిశారు. కంటైనర్ టాయిలెట్స్ ఆవశ్యకతను కమిషనర్‌కు వివరించారు. ఇందుకు కమిషనర్ మొదట నగరంలో డెమో చేయాలని కంపెనీ ప్రతినిధులకు ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ నాగమోహన్, ఏఈ హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ డివైడర్ల మధ్యలో ఉండే మొక్కలు పాడైతే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో పర్యటించారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ

అనంతపురం న్యూసిటీ: ప్రయాణికుడు బస్సులో పోగొట్టుకున్న పర్సును తిరిగి ఆయనకు అందజేసి ఆర్టీసీ ఉద్యోగులు తమ నిజాయితీని చాటుకున్నారు. మంగళవారం అనంతపురం బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు సదురు వ్యక్తికి అందజేశారు. వివరాలకు...ఈ నెల 27న మదనపల్లికి చెందిన ఫిజియోథెరపిస్టు జీ.కిరణ్‌కుమార్ హైదరాబాద్ నుంచి మదనపల్లికు వెళ్తున్నాడు. టిఫిన్ చేసే నిమిత్తం అనంతపురం బస్టాండ్‌లో దిగి, తన పర్స్‌ను పోగొట్టుకున్నాడు. కొందరు ప్రయాణీకులు పర్స్‌ను గమనించి అక్కడే ఉన్న కంట్రోలర్ శివలింగప్పకు సమచారాన్ని అందజేశారు. కంట్రోలర్ మైక్‌లో అనౌన్స్ చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు ఫోన్ చేసి చూడగా స్విచ్చాఫ్ అని వచ్చింది. పర్స్ పోగొట్టుకున్న ప్రవీణ్‌కుమార్ తిరిగి కంట్రోలర్ శివలింగప్పకు ఈ నెల 28న ఫోన్ చేసి వివరాలను తెలియజేశాడు. మంగళవారం అనంతపురం బస్టాండ్ మేనేజర్ మూర్తి, కంట్రోలర్ శివలింగప్ప పర్స్‌ను కిరణ్‌కుమార్‌ను అందజేశారు. దీంతో ప్రయాణీకుడు ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



బాధితుడికి పర్సును అందజేస్తున్న ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ మూర్తి, కంట్రోలర్ శివలింగప్ప

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానా

అనంతపురం సెంట్రల్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 13 మందికి ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున జరిమానా విధిస్తున్నట్లు సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాత్రి ట్రాఫిక్ ఎస్ఐలు లక్ష్మీనారాయణ, సతీష్, ఏఎస్ఐ అజయ్‌కుమార్ తదితరుల అధ్వర్యంలో నగరంలో వివిధ చోట్ల వాహన తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

రేపు ఎస్సీ కార్పొరేషన్ ఎండీ రాక

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఎస్సీ కార్పొరేషన్ ఎండీ విజయ్‌కుమార్ రేపు అనంతకు రానున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామూనాయక్ తెలిపారు. గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశం స్థానిక సాయినగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుందని ఆయన చెప్పారు.

గుర్తు తెలియని మహిళ మృతి

అనంతపురం సెంట్రల్: రైల్వేస్టేషన్ ఆవరణంలో మంగళవారం గుర్తు తెలియని మహిళ(32) మృతి చెందింది. కొద్దిరోజులుగా రైల్వే స్టేషన్ పరిసరాల్లో యాచిస్తూ జీవించేవారని, సదరు మహిళ టీబీ వ్యాధితో బాధపడుతుండేవారని పోలీసులు తెలిపారు. ఆరోగ్యం క్షీణించడం వల్లే మృతి చెందినట్లు భావిస్తున్నారు. మూడో పట్టణ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నారు.

న్యూఢిల్లీకి ఈఈ రామ్మోహన్‌రెడ్డి

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థ ఈఈ రామ్మోహన్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీకి బయలుదేరారు. ఈ నెల 30 నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీలో అమృత్ స్కీంకు సంబంధించి కెపాసిటీ బిల్డింగ్స్, రిఫామ్స్ అన్న అంశంపై శిక్షణ కార్యక్రమం జరగనుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి ఈయనతో పాటు హిందూపురం మునిసిపాలిటీ ఈఈ రమేష్ ఎన్నికయ్యారు. నగరపాలక సంస్థ ఎస్ఈ సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎస్ఈ నాగమోహన్, ఈఈ నారాయణ ఢిల్లీకి ఎంపిక కాగా వివిధ కారణాలతో వారు వెళ్లలేదు.

మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్: మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తెలిపారు. మంగళవారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో మైనార్టీల సంక్షేమం అమలు చేస్తున్న పథకాలు, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ బాబా తాజుద్దీన్, గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మోద్దీన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై అందజేశారు.

వెండితెర — తెలుగు/హిందీ/ఇంగ్లీష్

అనంతపురం

ఎస్వీసినీమాక్స్–జయజానకీ నాయక
నీలిమ – అమీతుమీ
త్రివేణి – వివేకం
తరంగణి – ఆనందోబ్రహ్మ
తేజస్విని – ఎ జంటిల్మన్
శాంతి – నేనే రాజు నేనే మంత్రి
సుధ – అర్జున్‌రెడ్డి
గౌరి – ఫిదా
గాయత్రి – వీఐపీ 2
గంగ – అర్జున్‌రెడ్డి
గౌతమి – లై



తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో **1966**లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. **1946**లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. **"Constitution Government in India"** గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న **22** భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ **360** ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ఠ కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. **"A Foreign Policy of India"** పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల **(SLP)** గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు **50%** రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బీహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి


పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.



రంగులు వేయండి



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఓటమినీ ఆస్వాదించాలి

• క్రీడాకారులకు జేసీ–2 ఖాజామోహిద్దీన్ పిలుపు • ఘనంగా క్రీడా దినోత్సవం • పలువురు క్రీడాకారులకు సన్మానం



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం


జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు

అనంతపురం సప్తగిరి సర్కిల్:

గెలుపుతో పాటు ఓటమినీ ఆస్వాదించడమే క్రీడాస్ఫూర్తి అని, దీనిని అలవర్చుకోవాలని క్రీడాకారులకు జేసీ–2 ఖాజామోహిద్దీన్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం అనంతపురంలోని ఇండోర్ స్టేడియంలో క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు ఉదయమే ఇండోర్ స్టేడియం నుంచి టవర్‌క్లాక్ వరకూ క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. హాకీ మాంత్రికుడిగా పేరుగాంచిన ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

సాయంత్రం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ అధ్యక్షత వహించారు. ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ వెంకటేశులు, జేసీ–2 ఖాజామోహిద్దీన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యే మాట్లాడారు. అసమానమైన క్రీడానైపుణ్యంతో ఇండియాకు అంతర్జాతీయ ఖ్యాతిని ధ్యాన్‌చంద్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. తన ఆట తీరుతో ప్రపంచ వ్యాప్తంగా ఆయన పలువురి మన్ననలు పొందారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో అనంత క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారన్నారు. జీవితంలో క్రీడలనేవి భాగంగా చేసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి క్రీడాకారుడికి లక్ష్యం ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన 19 మంది క్రీడాకారులకు ఘనంగా సత్కరించారు. అనంతరం క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కబడ్డీ, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, బాక్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో సీనియర్ అథ్లెట్ ముద్దుకృష్ణ, బాస్కెట్‌బాల్ మాజీ కోచ్ వెంకటేష్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరేంద్ర చౌదరి, కోచ్‌లు మనోహర్‌రెడ్డి, జీవన్‌కుమార్, మంజుల, జబీవుల్లా, ధనుంజయరెడ్డి, ఓంప్రకాష్, అనిల్‌కుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

బాస్కెట్‌బాల్ విజేత శ్రీ సాయి విద్యానికేతన్

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా డీఎస్‌ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ బాలుర జట్టు విజేతగా శ్రీసాయి విద్యానికేతన్ జట్టు నిలిచింది. రన్నర్‌ప్‌గా శ్రీ చైతన్య పాఠశాల అనంతపురం జట్టు నిలిచింది.

అమరావతికి జెడ్పీ పంచాయితీ!

4న సీఎం వద్దకు చమన్, పూలనాగరాజు


పూల నాగరాజు


చమన్

సాక్షి ప్రతినిధి, అనంతపురం: జెడ్పీ చైర్మన్ రాజీనామా వ్యవహారం మరో మలుపు తిరిగింది. మంగళవారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో చమన్ సాహెబ్ రాజీనామాపై ప్రకటన చేస్తారని అంతా భావించారు. అయితే ఈ పంచాయితీ తిరిగి అమరావతికి చేరింది. ఈ నెల 4న చమన్, జెడ్పీ పీఠం ఆశిస్తున్న గుమ్మఘట్ట జెడ్పీటీసీ సభ్యుడు పూల నాగరాజును అమరావతికి రావాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు సోమవారం వెలువడటంతో మంగళవారం టీడీపీ సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. మంత్రి దేవినేని హాజరయ్యారు. జెడ్పీ చైర్మన్ చమన్‌తో పాటు పూలనాగరాజు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఒప్పందం ప్రకారం రాజీనామా చేయాలని, ఇప్పటికే ఆలస్యమైందని చమన్‌కు మంత్రి దేవినేని సూచించినట్లు తెలిసింది. రాజీనామా చేసేందుకు అభ్యంతరం లేదని, అయితే రాజీనామా అనంతరం ప్రత్యామ్నాయంగా ఏదైనా నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని చమన్ కోరినట్లు సమాచారం. ఇది తన పరిధిలోని అంశం కాదని ముఖ్యమంత్రితో చర్చించాలని చమన్‌కు మంత్రి సూచించినట్లు చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా జనవరిలో తనకు దక్కాల్సిన జెడ్పీ పీఠం ఇప్పటికే దక్కలేదని, ఇప్పటికే 8 నెలలు ఆలస్యమైందని పూలనాగరాజు టీడీపీ నేతలతో వాపోయినట్లు తెలిసింది. చమన్ ఇప్పుడు రాజీనామా చేసినా తాను ఆ పదవి అధిష్టించాలంటే నెలకుపైగా సమయం పడుతుందని, ఇంకా ఈ పంచాయితీలు ఏంటని ప్రశ్నించినట్లు సమాచారం. ఇదే సమయంలో మంత్రి పరిటాల సునీత కూడా జోక్యం చేసుకుని ఒప్పందం ప్రకారం పదవికి రాజీనామా చేయాలని, ఇప్పటికే ఆలస్యమైందని సూచించినట్లు వినికిడి. అందరి మాటలు ఆలకించిన దేవినేని 4వ తేదీన చమన్, నాగరాజును రాజధానికి రావాలని సూచించినట్లు తెలిసింది.


ఎరా పాఠశాలలో ఆర్చరీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

• ఘనంగా క్రీడా దినోత్సవం

అనంతపురంలోని ఎరా ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కళాశాల చైర్మన్ అరుణ్‌కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల డీన్ పీవీ నరసింహారావు, కుశల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

– అనంతపురం రూరల్

నేత్రపర్వంగా రాధాష్టమి


పూజలందుకున్న రాధాకృష్ణులు (ఇన్‌సెట్‌లో) ప్రవచనం చెపుతున్న శ్రీమాన్ సత్యగోపీనాథ్

అనంతపురం కల్చరల్: స్వచ్ఛమైన ప్రేమకు రాధాకృష్ణులే ప్రతీకలని ప్రముఖ కృష్ణతత్వ ప్రచారకులు ఇస్కాన్ మందిరాల డివిజనల్ చైర్మన్ సత్యగోపీనాథ్ అన్నారు. రాధాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇస్కాన్ మందిరంలో మంగళవారం వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ప్రత్యేక పుష్పాలతో సర్వాంగసుందరంగా రాధాపార్థసారథులను అలంకరించి వసంత శోభను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇస్కాన్ అధ్యక్షుడు దామోదర గౌరంగదాసుతో పాటు సత్యగోపీనాథ్ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇస్కాన్ మందిరాలు చేపడుతున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ శాశ్వత సభ్యులతో పాటు వందలాది మంది కృష్ణభక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు క్రీడాకారులు


ఎంపికైన క్రీడాకారులతో అధ్యాపకులు

హిందూపురం రూరల్: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా సబ్ జూనియర్ జట్టును మలుగూరు ఏపీఆర్‌ఎస్‌డబ్ల్యూ గురుకుల పాఠశాలలో మంగళవారం ఎంపిక చేశారు. 20 మంది సభ్యులుగా ఉన్న జిల్లా జట్టును హ్యాండ్‌బాల్ జిల్లా ఆర్గనైజర్ ముస్తాఫా పర్యవేక్షణలో ఎంపిక చేసినట్లు ఆ పాఠశాల పీడీ యల్లారెడ్డి తెలిపారు. ఎంపికైన వారిలో గురుకుల పాఠశాలకు చెందిన ఏడుగురు, లేపాక్షి ఎంజేపీ విద్యార్థులు ముగ్గురు, పెనుకొండకు చెందిన ఒక్కరు, కళ్యాణదుర్గంలోని కేసీపీ పాఠశాల విద్యార్థులు నలుగురు, కదిరి వాల్మీకి పాఠశాల నుంచి ఒక్కరు చొప్పున 16 మంది ప్రధాన క్రీడాకారులతో పాటు స్టాండ్‌బై కింద మరో నలుగురిని ఎంపిక చేశారు.

అనంతపురం । బుధవారం । ఆగస్టు । 30 । 2017 సాక్షి



శింగనమల చెరువులో నిమజ్జనం చేసిన వినాయకులు



వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న కళాకారులు

మహాకాయా..

మళ్లీ కలుద్దాం

జనం...జనం..నిమజ్జనం
డప్పు దరువులు...
యువకుల కేరింతలు..
కోలాటాలు... కళాకారుల నృత్యాలు..
ఆదిదేవుని ఉత్సవానికి
అనంత జనసంద్రమైంది...
ఊరంతా ఏకమై గౌరీనందనుడిని
గంగఒడి చేర్చింది.

ఐదు రోజుల పాటు పూజలందుకుతున్న విఘ్నేశ్వరుడు మంగళవారం నిమజ్జనానికి తరలి వెళ్లాడు. అనంతపురంతో పాటు కదిరి, తాడిపత్రి పట్టణాల్లోనూ శోభాయాత్రగా కమనీయంగా సాగింది. వివిధ కళారూపాల కోలాహలం మధ్య గణనాథుడిని గంగ ఒడికి చేర్చారు. నీటి కొరత కారణంగా అనంతపురంలోని వినాయక విగ్రహాలను 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిమజ్జనం చేశారు.

- అనంతపురం కల్చరల్



శింగనమల చెరువులో వినాయకుడి విగ్రహాన్ని క్రేన్‌తో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



శింగనమల చెరువులో నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం



నిమజ్జన వేడుకల సభలో ప్రసంగిస్తున్న ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి



తాడిపత్రి టౌన్: తాడిపత్రిలోని కర్ణాటక బ్యాంక్ వద్ద గణనాథుల శోభాయాత్ర



వాహనం ముందు భక్తుల ఆనందోత్సాహం

మట్టి వినాయకుల ప్రాశస్త్యాన్ని పెంచుతాం: మేయర్


అనంతపురం కల్చరల్: మూడున్నర దశాబ్దాలుగా సాగుతున్న వినాయక ఉత్సవాలను రానున్న రోజుల్లో మరింత ఘనంగా మట్టి వినాయకులతో నిర్వహిస్తామని మేయర్ స్వరూప వెల్లడించారు. సప్తగిరి సర్కిల్ వినాయక చౌక్ వద్ద జరిగిన నిమజ్జనోత్సవ కార్యక్రమంలో మేయర్ మాట్లాడారు. ప్రత్యేక పరిస్థితుల్లో వినాయక నిమజ్జనాన్ని ఈసారి నగరంలో కాకుండా శింగనమల చెరువులో నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు కాస్త బాధగా ఉన్నా...రానున్న రోజుల్లో ఇలాంటి ఇబ్బందులు కలగవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇన్నేళ్ల ఉత్సవాల నిర్వహణలో దైవ భక్తిని దేశభక్తిగా మార్చడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను చేపడుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు హితం కలిగించే మట్టి వినాయకుల పాశస్త్యాన్ని మరింత పెంచుదామని పిలుపునిచ్చారు. అంతకుముందు శోభాయాత్ర ప్రారంభానికి గుర్తుగా కాషాయ పతాకాన్ని ఎగురవేశారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

అంతకుముందు మాట్లాడిన ప్రముఖ కవి పొద్దుటూరు ఎల్లారెడ్డి హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. సంఘవిద్రోహ శక్తులు పెట్రేగిపోతున్న ఈ తరుణంలో దేశరక్షణ కోసం యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు హిందూ సంస్థల ప్రతినిధులు పరుచూరి రమేష్, జంగటి అమర్‌నాథ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులతో పాటు కళాశాల స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి బంగారు పతకాలను అందించారు.

నిమజ్జనం ప్రదేశంలో భక్తులకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆలూరి సాంబశివారెడ్డి, ఎస్‌ఆర్‌ఐటీ సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి





కదిరిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



రాజహంస అపార్ట్‌మెంట్ వద్ద రంగులు పూసుకుంటున్న మహిళలు



శోభాయాత్రలో యువత కేరింత



శింగనమల చెరువువద్ద నిమజ్జనాన్ని తిలకిస్తున్న భక్తులు



తాడిపత్రి టౌన్: జయనగర్ కాలనీలో ఉట్టి కొడుతున్న యువకులు



ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తున్న చిన్నారులు, మహిళలు



కదిరి: ముత్యాలచెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం



రాప్తాడు మండలం చిన్నయనగర్ బీసీ కాలనీ యువత నృత్యాలు



శింగనమల చెరువులో వద్ద నిమజ్జనం అనంతరం సెల్ఫీలు దిగుతున్న దృశ్యం

● గణపతి లడ్డు @ రూ.76 వేలు

వినాయక చవితిని పురస్కరించుకుని ఉరవకొండలోని రంగావీధిలో కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువుదీర్చిన గణనాథుడిని మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్వామి వద్ద ఉంచిన లడ్డును వేలం వేయగా అదే వీధికి చెందిన నాగభూషణం రూ. 76 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. అదే సమయంలో వినాయకుడికి కప్పిన శాలువను రూ. 33 వేలకు సూర్యనారాయణ, కండువాను రూ. 10,500కు విజయ్‌కుమార్ దక్కించుకున్నారు.

– ఉరవకొండ:

లడ్డును దక్కించుకున్న భక్తుడిని అభినందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

